

18వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 9 సెప్టెంబర్ 2024 పేజీలు 12


### మాదాపూర్‌లో సున్నం చెరువును ఆక్రమించి కట్టిన

# నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా

**నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే కూల్చివేశాం : హైడ్రా కమిషనర్ రంగనాథ్**





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న ఇండ్లను హైడ్రా అధికారులు కూల్చేశారు. హైడ్రా కూల్చివేతలపై పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. సున్నం చెరువు మొత్తం విస్తీర్ణం 26 ఎకరాలు. చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. వీటిలో భారీ షెడ్స్, భవనాలు ఉన్నాయి. వీటిని హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు ఎఫ్టీఎల్లో ఉన్న సర్వే నంబర్లు 12,13,14,16లలో పదుల సంఖ్యలో షెడ్స్ను నిర్మించి కబ్జాదారులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వీటన్నింటిపై హైడ్రా అధికారులు, స్థానిక రెవెన్యూ,

మిగతా 2లో

### వెలగని వీధి దీపాలు...

# అంధకారంలో కాలనీలు

- రాత్రయిందంటే చీకట్లో మగ్గుతున్న వెంగళరావునగర్ డివిజన్ ప్రాంతాలు
- యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోని అధికారులు
- వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలు, బస్తీలు కొంతకాలంగా వీధి దీపాలు కరువై చీకట్లో మగ్గుతున్నాయి. ఈ సమస్యపై ప్రజల నుండి పిర్యాదులు వెల్లువెత్తుతున్నా సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. వివరాలలోకి వెళితే...యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలోని

మిగతా 2లో

### ప్రజల సంక్షేమమే

# ప్రధాన ధ్యేయం

**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

### నేడు హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా సి.వి. ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మాత్తుగా నియమించింది. ఈ మేరకు సి.వి. ఆనంద్ సోమవారం బంజారహిల్స్ రోడ్డు నెం. 12లోగల నగర పోలీస్ కమీషనరేట్‌లోగల కార్యాలయంలో హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. గతంలో సి.వి. ఆనంద్ నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్‌గా, నగర పోలీస్ కమీషనర్‌గాకూడ పదవీ బాధ్యతలు చేపట్టిన విషయం నగరవాసులకు తెలిసిందే.

### శ్రీ గణపతి నవరాత్రుల

# ఉత్సవాలు ప్రారంభం

**తీగుల్ల పద్మారావు గౌడ్**



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ ; మోండా మార్కెట్ టకార బస్తీ లోని అశోక యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్

మిగతా 2లో

# ఘనంగా వరుణ్ డెవలపర్స్ గణనాధుడి చవితి ఉత్సవాలు

**● ప్రత్యేక పూజలు నిర్వహించిన సంజయ్‌కుమార్, రమేష్ నాయుడు ● విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి ● స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో వరుణ్ డెవలపర్స్ సెఎండి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కార్యక్రమంలో సంఎండి రమేష్ నాయుడుతో పాటు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ పాల్గొని గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అనుగ్రహంతో అన్ని విధాలా శుభం జరగాలని, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి భారతీయుల అతి ముఖ్య పండుగలలో ఇది ఒక పండుగ అని పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టిన రోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని సంజయ్‌కుమార్ గుర్తు చేశారు. వినాయక ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వహించుకొని స్వామి వారి నిమజ్జనం కార్యక్రమాన్ని శాంతియుతంగా ఇతరులకు ఇబ్బంది కలుగకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ సిబ్బంది, శ్రీనివాస్, బాబ్లీ తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబరు,11వ తేదిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం : గడ్డం జ్ఞానేశ్వర్-కొండూరు గంగాధర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లాల అధ్యక్ష,కార్యదర్శుల, నగర శాఖ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ప్రత్యేక సమావేశం సెప్టెంబరు,11వ తేదిన బుధవారం ఉదయం 10.30 గంటలకు నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర సంఘం భవనం ప్రాంగణంలో భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగా ధర్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యత్వం కట్టని జిల్లాలవారు తప్పకుండా సంఘం సభ్యత్వం కట్టి రసీదును పొందాలని వారు కోరారు. రాష్ట్ర కార్యవర్గ,జిల్లాల అధ్యక్ష,కార్యదర్శుల సమావేశంకు ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా పాల్గొని సమావేశాన్ని విజయవంతంచేసి,అతిథి మర్యాదను స్వీకరించాలని వారు కోరారు. తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గంకు,జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు,కార్యవర్గాల ప్రతినిధులకు, సంఘంలో సభ్యత్వం కలిగిన సభ్యులందరికి సంఘం తరపున ప్రత్యేకంగా వినాయక పండుగ శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు గడ్డం జ్ఞానేశ్వర్,కొండూరు గంగాధర్‌లు తెలిపారు.

# వెలగని వీధి దీపాలు... అంధకారంలో కాలనీలు

**మొదటి పేజి తరువాయి :**వెంగళరావునగర్ డివిజన్ కాలనీలు, బస్తీలు కొంతకాలంగా వీధి దీపాలు వెలగక అంధకారంలో మగ్గుతున్నాయి. ఇదే సమస్య విషయమై గత నెలలో డివిజన్ పరిధిలోని సిద్దార్థనగర్ కాలనీ సామాజిక భవనంలో స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సమస్యలపై శంఖారావం' కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నేతలు, ఆయా కాలనీల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సైతం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం గడిచి నెల దాటినా ఇంత వరకూ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తరాయ్యైంది. అంతకుముందు కూడా నెల రోజుల ముందు నుండే ఈ సమస్యపై అధికారులకు మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు అధికారులకు పిర్యాదు చేశారు. అయినా ఫలితం శూన్యం. ఇదే విషయమై సంబంధిత అధికారులను 'మేజర్‌న్యూస్' ప్రశ్నించగా తమకు కొద్ది నెలలుగా ఈ విషయమై పిర్యాదులు వెల్లువెత్తుతున్న విషయం వాస్తవమే అయినప్పటికీ తాము పై అధికారుల నుండి అనుమతి వచ్చి వీధి దీపాలు మంజూరు జరిగితే వాటిని ఏర్పాటు చేయగలం అన్నారు. అంతేగాక యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలోని అయిదు డివిజన్లైన వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లకు సుమారు 1500 పై చిలుకు వీధి దీపాలు అవసరం ఉండగా కేవలం 100 మాత్రం మంజూరయ్యాయని త్వరలోనే వాటిని అమరుస్తామన్నారు. అయితే వాటిని ఏర్పాటు చేయడానికి కాంట్రాక్ట్ వర్కర్లు ప్రస్తుతం తమ డిమాండ్లకోసం సమ్మె చేస్తున్నారు కాబట్టి ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కారమై వారు విధుల్లో చేరితే మంజూరైన ఆ 100 వీధి దీపాలను ఒక్కో డివిజన్‌కు సుమారుగా 20 చొప్పున అమరుస్తామని తెలిపారు. కాగా వెంగళరావునగర్ డివిజన్ విషయానికే వస్తే ఒక్క వెంగళరావునగర్ కాలనీలో 25కు పైగా, మధురానగర్ కాలనీలో సుమారు 70 నుండి 80 వీధి దీపాలు, అదే విధంగా సిద్దార్థనగర్, లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్ ఇలా లెక్కలేస్తూపోతే వందలాది వీది దీపాలు కావాలి. కానీ, పరిస్థితి మరోలా ఉంది. ఇదిలా ఉండగా వాస్తవానికి ఇప్పటి వరకు ఈ వీధి దీపాల కాంట్రాక్టు కాల వ్యవధి కొద్ది రోజుల క్రితం పూర్తవగా తిరిగి మరో యేడాది పొడిగించినట్లు తెలిసింది.

**వీధి దీపాలులేక పెరుగుతున్న సమస్యలు...**

వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో వీధి దీపాలు లేక రోడ్లన్నీ రాత్రయిందంటే చాలు చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు వాపోతున్నారు. అసలే పండుగల సమయం, బైటికి వచ్చే మహిళలు చీకట్లో బిక్కుబిక్కుమంటూ ఇండ్లకు వెళ్లాల్సి వస్తోందని, చైన్ స్నాచర్లు, పోకిరీలు వంటి సంఘ విద్రోహ శక్తులకు ఇది అదనుగా ఉండే పరిస్థితి దాపురించిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక చీకట్లో సీసీటీవీ కెమెరాలు కూడా సరిగా పనిచేయలేవని ఆయన తెలిపారు. పోలీసులు కూడా ఇదే విషయాన్ని ఉటంకించినట్లు పేర్కొన్నారు. మరోవైపు వీధి కుక్కలు విజృంభించి జనాలపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయన్నారు. వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీధి దీపాల గురించి ఎన్నిసార్లు పిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**మా ట్యాక్సులు మాఫీ చేయండి...మేమే మా సమస్యలు పరిష్కరించుకుంటాం**

మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు మాట్లాడుతూ ఒకవేళ వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి అధికారులకు ఇబ్బందిగా ఉంటే మేమే డబ్బులు పోగేసుకుని వాటిని ఏర్పాటు చేసుకుంటాం...అయితే మా ట్యాక్సులన్నీ మాఫీ చేయండని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని తాము సమస్యలపై శంఖారావం కార్యక్రమంలో కూడా పేర్కొన్నామన్నారు. ట్యాక్సులన్నీ కడుతున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటే ఇంక ఫలితమేముందని ఆయన వాపోయారు.

**జోనల్ కమిషనర్‌తో మాట్లాడుతా...కార్పొరేటర్ దేదీప్య విజయ్ ...** ఈ విషయమై డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్‌ని 'మేజర్‌న్యూస్' వివరణ కోరగా డివిజన్ పరిధిలోని కాలనీల్లో వీధి దీపాల సమస్య రోజురోజుకీ తలనొప్పిగా మారిందని, ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు పరిస్థితిని వివరించినా ఇదిగో చేస్తాం, అదిగో చేస్తాం అంటున్నారు తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక లాభం లేదు నేనే స్వయంగా జోనల్ కమిషనర్ దగ్గరకు వెళ్లి మాట్లాడుతాను అన్నారు.



### ఖైరతాబాద్ గణనాధుని దర్శించుకున్న కోట నీలిమ

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని గణనాధుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాల్ సుదాం మరియు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

### జహంగీర్‌నగర్ కాలనీ గణనాధుడి వద్ద సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జహంగీర్‌నగర్ కాలనీలోని వినాయక యువజన సంఘం అధ్యక్షుడు సాలార్ శ్రీధర్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఉత్సవాలు భక్తి శ్రద్దలతో, శాంతియుతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ సూచించారు. గణనాధుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

### మహా గణపతి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

మహా గణపతి ప్రత్యేక పూజలో ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపంలో కొలువుదీరిన మహా గణపతికి ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సుభాలకు ఆది దేవుడైన గణాధిపతి ప్రజలందరి పూజలు స్వీకరించి అందరికి సకల శుభాలు, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. విఘ్నాలు తొలగించి విజయాలని కలిగించి అందరిని ఆశీర్వదించి చల్లగా దీవించాలని భగవంతుడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

### మాదాపూర్‌లో సున్నం చెరువును ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా

**మొదటి పేజి తరువాయి :**మున్సిపల్, ఇరిగేషన్, పోలీసుల ఆధ్వర్యంలో సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మిస్తున్నటువంటి నాలుగు అంతస్తులు, రెండు అంతస్తుల భవనాలు, ముప్పైకిపైగా షెడ్లను అధికారులు నేలమట్టం చేసి పది ఎకరాల చెరువు భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే కూల్చివేసాం : హైడ్రా కమిషనర్ రంగనాథ్ ..** కూల్చివేతలకు సంబంధించి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరింత స్పష్టత ఇచ్చారు. నిబంధలనకు విరుద్ధంగా ఉండి, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే కూల్చివేస్తున్నట్టు వెల్లడించారు. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లో ఉన్నప్పటికీ... ఆయా నిర్మాణాల్లో ఎవరైనా నివాసం ఉంటే ఆ నిర్మాణాలను కూల్చడంలేదని స్పష్టం చేశారు. ఆ మేరకు ప్రజలకు హామీ ఇస్తున్నామని తెలిపారు. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉంటున్న స్థలాలను, ఇళ్లను కొనుగోలు చేయవద్దని ప్రజలకు సూచించారు.

**ఒంటిపై కిరోసిన్ పోసుకుని అధికారులను బెదిరించిన ఐదుగురు..** దీంతో కిరోసిన్ ఒంటిపై పోసుకొని ఐదుగురు ఆత్మహత్యాయత్నం చేసుకుంటామని బెదిరించారు. తమ భవనాలు కూల్చివేస్తే ఒంటికి నిప్పంటించుకుంటామని... అధికారులను హెచ్చరించారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని అధికారులను నిలదీశారు. తాము పిల్లాపాపలతో ఉన్నాం ఎక్కడికి వెళ్లాలంటూ వారు గగ్గోలు పెట్టారు. తమ నివాసాలను కూల్చి వేయకూడదని, అక్కడి నివాసితులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

## శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :**

ప్రారంభించారు. ఈ సందర్భంగా తన కుటు ంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 45 సంవత్సరాలుగా ప్రతీ ఏటా విభిన్న మైన రీతిలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆధ్యాత్మికత, ఆహ్లాదం, విజ్ఞానం ఉట్టి పడేలా ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయడం ఓ ఆనవాయితీగా పద్మారావు గౌడ్ మార్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామూహికంగా నిర్వహించే అన్ని వినాయక చవితి ఉత్సవాలను పరస్పరం ఆనందోత్సవాలతో నిర్వహించుకోవడం జంట నగరాల ప్రత్యేకత అని అన్నారు. బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అశోక్ యువజన సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహానికి పద్మారావు గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. లోక కళ్యాణానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అక్టోబర్ 24న ఓయూలో 50 ఏళ్ల పిడిఎస్‌యు వార్షికోత్సవ సభ

● బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయి

●హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు) తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కమిటీల ఆధ్వర్యంలో అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో జరిపే 50 ఏండ్ల పి డి ఎస్ యు వార్షికోత్సవ సభ లోగో ను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పిడిఎస్యు రెండు రాష్ట్రాల శాఖలు ఐక్యంగా ఈ సభను నిర్వహించడం, భవిష్యత్తులో ఐక్యం అవుతామని ప్రకటించడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థి ఉద్యమాల ద్వారానే అనేక హక్కులను సాధించామన్నారు. 1975లో జరిగిన రమేజాబి ఘటనపై పి డి ఎస్ యు ఉద్యమించిన ఫలితంగానే మహిళలను అరెస్టు చేస్తే సాయంత్రం 6 గంటల్లోపు విడుదల చేయాలనే చట్టం వచ్చిందన్నారు. విద్య కార్పొరేటీకరణ కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. గతంలో క్యాపిటేషన్, మేనేజ్మెంట్ ఫీజులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ద్వారా ప్రభుత్వాలే కూలిపోయాయి అన్నారు. బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయని ఉద్యమాల నిర్మించేందుకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, కోల శంకర్, స్నేహలత, మారోజు వీరన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశించారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే సభ విజయవంతం కావాలని సభ స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం, సమ సమాజం కోసం పోరాడాలని పిలువునిచ్చారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈ. ఉపేందర్, ఏ ఈ గోపికృష్ణ,డాక్టర్ దుబ్బా రంజిత్, వెస్ట్ బెంగాల్ నాయకుడు హరిజ్ఞా, డాక్టర్ పోటు నారాయణ, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మామిడికాయల పరుశురాం లు మాట్లాడుతూ... పి డి ఎస్ యు కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే పరిమితం కాకుండా సమాజంలో సమూలమైన మార్పు తేవడానికి పోరాటం చేస్తుందన్నారు. రెండు శాఖలు ఐక్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం, భవిష్యత్తులో ఐక్యం అవ్వడం విద్యార్థి ఉద్యమాల్లో మంచి ప్రభావితం వేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అమ్మాయిలపై దాడులకు వ్యతిరేకంగా, విద్యార్థుల హక్కుల కోసం డిమాండ్ల సాధన కోసం నిత్యం పోరాటం చేస్తుందన్నారు.పి డి ఎస్ యు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి మహేష్, పొడ పొంగి నాగరాజు, బోనగిరి మధు, భూషణం, కే భాస్కర్, ఎల్ రాజశేఖర్ లు మాట్లాడుతూ... విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ప్రభుత్వాలు విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చాయని, వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గడ్డం శ్యామ్, శ్రీనివాస్, నవీన్, శ్యామ్, శరణ్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ నేపథ్యంలో నారాయణగూడ మార్కెట్, వై ఎం సి ఏ చౌరస్తాలో ఏర్పడిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ఆదివారం తరలించారు. డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, ఏ ఎం ఓ హెచ్ డా. హేమలత సూచనల మేరకు శానిటేషన్ సూపర్వైజర్ తిరుపతి నాయక్ తరలింపు ప్రక్రియను చేపట్టారు . ఎస్ఎఫ్ఏ సోమయ్య పారిశుద్ధ కార్మికులతో విగ్రహాల తరలింపు సమయం, పూజా సామాగ్రి అమ్మిన ప్రాంతాల్లో ఏర్పడిన చెత్తను ఇతర వ్యర్థ పదార్థాలను జిహెచ్ఎంసి వెహికల్ లో తరలించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తే దోమలు ఇతర కీటకాలు పెరిగే అవకాశం ఉండదు అని అన్నారు. దీంతో ప్రజలకు సీజనల్ గా వచ్చే వ్యాధులకు దూరంగా ఉండే అవకాశం కలుగుతుందని అన్నారు. డిప్యూటీ కమిషనర్ అంబర్పేట్ సర్కిల్లో నిరంతరం పర్యటిస్తూ, పారిశుధ్యం పై ఉద్యోగులను నిరంతరం అప్రమత్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శ్రీనివాస్, ఎం సతీష్ చంద్ర ఇతర పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# 14 నుంచి హెచ్.ఐ. సి.సి లో ఫ్యాషన్ షోలో ప్రత్యేకమైన ఆభరణాల ప్రదర్శన



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అత్యంత ప్రీమియం బంగారు ఆభరణాల కోసం హెచ్ .ఐ.సిసి నోవాటెల్ లో హై.లైఫ్ జ్యువెల్స్ ప్రదర్శన ను 14 వ తేది నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హై.లైఫ్ జువెల్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో నిర్వహించబడే జ్యువెలరీ ఫ్యాషన్ షో లో 100కి పైగా అగ్రశ్రేణి జ్యువెలరీ బ్రాండ్ల నుండి ఆభరణాలను కలిగి ఉన్న అత్యంత ప్రీమియం అతిపెద్ద ఆభరణాల ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను నగరం లో నీ ఓ హోటల్ లో నటి స్రవంతి చోకరోవు, నటి నాయని పావని, నటి ప్రియాంక చౌదరి, అనేక మంది ఆభరణాల ప్రేమికులు, మోడల్లు హైలైఫ్ జ్యువెల్స్ ఎగ్జిబిషన్ తేదీలను ప్రకటిస్తూ గ్రాండ్ జ్యువెలరీ షోకేస్లో ప్రత్యేకమైన బంగారం, డైమండ్, టెంపుల్, పోల్కీ, ఫ్యూజన్ ఆభరణాలను ప్రదర్శించారు.

# జవహర్‌నగర్‌లోని వాడవాడలా వైభవంగా గణపతి పూజలు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28 డివిజన్‌లలోని వాడవాడల్లో వినాయక విగ్రహాలు వెలిశాయి. శనివారం ఉదయం నుంచి యువకులు, మహిళలు, చిన్నారులు. ప్రజలు, ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు విద్యుత్‌ద్వీపాలంకరణతో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను మైక్ సౌండ్, బ్యాండ్‌మేళాలతో వేదమంత్రోచ్చరణలతో ఘనంగా ప్రతిష్టించారు. శ్రీరాంనగర్‌లోని శ్రీవరసిద్ధి వినాయక ఆలయంతో పాటు అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్‌నగర్‌లోని వినాయక మండపంలో కార్పోరేటర్లు కుతాడి సాయికుమార్, నాయకులు దొంతగాని కోటేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, ఆకుల ప్రభాకర్‌గౌడ్, ద్నుపోతుల రాజు, కనకయ్య, ఆన ంద్, విజయ్, రాజుగౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మినగర్ కాలనీలోని శ్రీఅభయాంజనేయ శివసాయి దేవాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడె ంట్ పిన్నోజు సుధాకర్‌చారి, ఆలయ కమిటి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజలు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: కొప్పిశెట్టి దినేష్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ , బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గ్రేట్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు, ముదిరాజ్‌లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

● బిసి కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి ● కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుంది

● ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్రంలో బిసి జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న యాదవులు, ముదిరాజ్ సామాజిక వర్గాలని కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా అణచివేసిందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. బిసిలలో అధిక జనాభా కలిగిన యాదవులకు, ముదిరాజ్ సామాజిక వర్గాలకు ఒక్క మంత్రి పదవి లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న యాదవులకు మంత్రి పదవి ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పదవులలో యాదవులకు, ముదిరాజ్‌లకు సముచిత స్థానం దక్కడం లేదన్నారు. క్యాబినెట్ విస్తరణ చేస్తే యాదవ, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి కుల గణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లాలని, లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని డాక్టర్ అజయ్‌కుమార్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ హామీని కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఉస్మాన్‌సాగర్–హిమాయత్‌సాగర్ జలాశయాల్లో ఒకటి–రెండు ఫీట్ల మేరకు గేట్లను ఎత్తివేసిన అధికారులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏగువన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్(గండీపేట),హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లకు వరదనీరు భారీగా చేరడంతో ఇన్ ఫ్లో కారణంగా రెండు పూర్తి ట్యాంక్ స్థాయికి (ఎఫ్.టి.ఎల్.)చేరుకున్నాయి. ముందు జాగ్రత్త చర్యగా జల మండలి అధికారులు శనివారం సాయంత్రం 5.00 గంటలకు ఉస్మాన్‌సాగర్‌లో రెండు గేట్లను,ఒక ఫీటు ఏత్తుకు,హిమాయత్‌సాగర్ ఒక గేట్‌ను ఒక ఫీట్ పైకి ఏత్తి నీటిని దిగువనునన మూసి నదిలోకి వదలారు. ఉస్మాన్‌సాగర్ రెండు గేట్ల ఒక్కో అడుగు మేర ఏత్తితే 226 క్యూసెక్కుల ఔట్ ఫ్లో.....హిమాయత్‌సాగర్ ఒక అడుగు ఏత్తితే 340 క్యూ సెక్కుల ప్రవాహం ఉంటుంది. జలాశయాల గేట్లు ఏత్తి నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని జల మండలి ఎం.డి. ఆశోక్‌రెడ్డి సంబంధించిన అధికారులు,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగంతోపాటు బల్దియా,పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 1400 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.....ఉస్మాన్‌సాగర్‌కు 1800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుంది. హిమాయత్‌సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టంః 1763.50 అడుగులు ఉండగా,ప్రస్తుతం నీటి స్థాయి 1761.10 అడుగులు.....రిజర్వాయర్ పూర్తి సామర్థ్యంః2.970 టి.ఎం.సి.లు, ప్రస్తుత సామర్థ్యంః2.455 టి.ఎం.సి.లు..... ఉస్మాన్‌సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టంః1790.00 అడుగులు..... ప్రస్తుత నీటి స్థాయిః1787.95 అడుగులు..... రిజర్వాయర్ పూర్తి సామర్థ్యంః3.90 టి.ఎం.సీ.లు ప్రస్తుత సామర్థ్యంః3.430 టి.ఎం.సీ.కలిగి ఉంది.

# సమాజ సేవలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సేవలు అమోఘం

## ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు ప్రశంస



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నాలుగుశతాబ్దాలుగా నిరంతరం సమాజ సేవలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ సేవలు అమోఘమని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు అన్నారు.మొజింజాహి మార్కెట్ కార్యాలయంలో ప్రముఖ సంస్కృతిక మరియు సామాజిక సేవా సంస్థ అయిన తెలుగు కళావేదిక ఆధ్వర్యంలో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ లో మన రాష్ట్రం నుండి డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక్కరికే యూనివర్సిటీ ప్రొఫెసర్ల చే సన్మానించబడి తిరిగి వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి శాలువా పూలమాల ,జ్ఞాపికతో నాదెండ్ల భాస్కరరావు ఘనంగా సన్మానించారు. తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర చైర్మన్గా మరియు ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా గత 40 సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణ ,శాంతి, మతసామరస్యం ,జాతీయ సమైక్యత ,మాదకద్రవ్యాల నివారణ, కాలుష్య నియంత్రణ, ఉచిత ఆరోగ్య శిబిరాలు ,క్షయ ,ఎయిడ్స్, గుండె, బ్లడ్ ప్రెషర్, చక్కెర వ్యాధి తో పాటు సమాజ సంక్షేమ అభివృద్ధికై నిరంతరం సేవలందిస్తున్నారని అన్నారు. నవభారత్ నిర్మాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సూర్య పల్లి రవికుమార్ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాలుగా డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ చేసిన కార్యక్రమాలు చాలా అభినందనీయమని అమెరికా యూనివర్సిటీలోని ప్రొఫెసర్లు గుర్తించి సన్మానించడం చాలా అభినందనీయమని ప్రశంసించారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రులు, గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులను అందుకున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలుగు కళావేదిక అధ్యక్షులు సభ్యులు పాల్గొని డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగ సంబరాలు....గల్లీ గల్లీలో ప్రతిష్ఠించిన వినాయకుడి మండపాలు









సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జంట నగరంలోని ప్రజలందరు శనివారం వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలమధ్య ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు వర్షాన్నిసైతం లేక్క చేయడం మండపాల నిర్వాహకులు తమ తమ బస్తీల్లో,గల్లీల్లో ప్రతిష్టించిన మండపాల్లో వినాయకుడిని రాత్రివరకు ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు వినాయకుడి మండపాన్ని దేదీవ్యంగా తీర్చిదిద్ది ఎంతో అందంగా ముస్తాబు చేశారు. మొదటి రోజున మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా పూజారితో ప్రత్యేకంగా వినాయకుడికి పూజలు నిర్వహించి,వినాయకుడికి ఎంతో ప్రీతి అయిన పాయసంను సమర్పించి, తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈసారి స్థానిక యువకులే సొంతంగా డబ్బులు వేసుకుని,మరీ కొన్ని ప్రాంతాల్లో లీడర్లుగా చెలామణి అవుతున్న వారు ఏంత నిర్ణయిస్తే, అంతమేరకు చందాలు ఇవ్వడం లేదా,అన్నదానం,డి.జె.,విగ్రహం ఖర్చులు భరించేవిధంగా వారిని ఒప్పించి,తమ తమ బస్తీల్లో,కాలనీల్లో,ప్రధాన రోడ్లమీద,మార్కెట్లలో వినాయకుడిని ప్రతిష్టించుకున్నారు.ఈసారి మండపాల నిర్వాహకులు అంతగా చందాలమీద ఆధారపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో విశేషం. ఏ గల్లీలో చూసిన పోటాపోటీగా వినాయకులను స్థానిక యువకులు ప్రతిష్టించి,వినాయకుడిమీద తమ స్వామి భక్తిని చాటుకున్నారు. ఆఫ్జల్గంజ్ సిద్ధిఅంబర్బజార్లోని శ్రీభాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయంలోకూడ వినాయక చవితి ప్రత్యేక పూజలుకూడ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా. భగవంత్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**వామ్మో!.... డి.జె.ల భారీ శబ్దాలు.....భయాందోళనలో గుండె వ్యాధిగ్రస్తులు....**

వినాయక విగ్రహాలను మండపాలకు తరలించే సమయంలో డి.జె.ల శబ్దాలు ప్రధానంగా గుండె వ్యాధిగ్రస్తులు తీవ్ర భయాందోళనకు గురికావల్సిన దుస్థితి నెలకుంది. వారి కుటుంబీకులుసైతం ఈ భారీ శబ్దాలవల్ల గుండె వ్యాధితో బాధపడుతున్న తమ వారికి ఏదైన సంఘటన చోటుచేసుకుంటే,అందుకు ఏవరు బాధ్యత వహిస్తారంటూ ఒకరినొకరు ప్రశ్నించుకోవడం జరిగింది. అంతేగాక ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వారి చేవులు దద్దరిల్లేవిధంగా,గుండె దడ దడ కొట్టుకునేవిధంగా అతి భారీ శబ్దం చేస్తూ డి.జె.లను వినియోగించడంతో స్థానిక ప్రజలతోపాటు ఈ మార్గంలో రాకపోకలు కొనసాగిస్తున్న ప్రజలు శాపనార్థాలు పెట్టుకుంటూ వెళ్ళడం కనిపించింది. అంతేగాక, ఇళ్ళల్లో గుండె వ్యాధితో బాధపడే రోగులు,బి.పి.,షుగర్ పేషంట్లు మాత్రం అతి భారీగా డి.జె.లనుంచి వచ్చే శబ్దాన్ని తట్టుకోలేకపోయారు. ఈ విషయంలో స్థానిక పోలీసులుసైతం తమకేమిపట్టనట్లుగా ప్రేక్షక పాత్రను పోషించారనే విమర్శలు వాహనాదారులనుంచి వినవచ్చాయి. అయినా డి.జె.లనుంచి వచ్చే భారీ శబ్దం రోగులను మరిత భయాందోళనకు గురిచేసేవిధంగా మారిందని,దేవుడిమీద భక్తి అంటే ఇదేనా!అతి భారీగా డి.జె. శబ్దం పెట్టి గంతులువేస్తేనే,భక్తి ఊడిపడుతుందా! అనే ప్రశ్నలు వాహనాదారులనుంచి,స్థానికులనుంచికూడ తీవ్రంగా వినవస్తున్నాయి. అయినా యువత డి.జె.లను వాడితే, తక్కువ శబ్దంతో ఆనందోత్సవంతో వాడితే బాగుంటుంది,ఏవరికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవల్సిన బాధ్యతకూడ మండపాల నిర్వాహకులదే. ఆలా కాకుండా అడ్డాగోలుగా అధిక శబ్దంతో డి.జె.లను పెట్టి ఆనందోత్సవంతో చిందులు వేస్తామంటే,అందుకు చోటుచేసుకునే పరిణామాలకు మండపాల నిర్వాహకులే తగిన నైతిక బాధ్యతను వహించాల్సి వస్తోందని స్థానికులు,వాహనాదారులు పేర్కొంటున్నారు. పండుగలు అందరిలో ఉత్సాహాన్ని,భక్తిభావాన్ని పెంపొందేలా ఉండాలితప్పా, అధిక శబ్దంతో డి.జె.లను పెట్టి,వివిధ వ్యాధులతో బాధపడేవారికి ఇబ్బంది కలిగేవిధంగా వ్యవహారించడం ఏమాత్రం మానవత్వం కాదు. ఏమాత్రం భక్తిభావంకూడ కాదు. ఈ విషయాన్ని మండపాల నిర్వాహకులు ఇకనైనా మానవతాధృక్పథంతో స్పందించి, మరో 10 రోజులపాటు మండపాలవద్దకూడ అధికంగా డి.జె.ల శబ్దం రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమేగాక, వినాయక నిమజ్జనం సమయంలోకూడ ఇదే విధానాన్ని అవలంభించి, డి.జె.లనుంచి అధిక శబ్దం రాకుండా మామూలు స్థాయి శబ్దంతో భక్తిభావంలో లీనమయి,భక్తిభావతో నిమజ్జనానికి వినాయకులను తరలించి,అందరికి ఆదర్శంగా నిలవాలని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## కర్మన్ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: శ్రీ వినాయక చవితిని పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వెలసి యున్న శ్రీ విజయ వినాయక స్వామి వారి మూల విరాట్టుకు ఉ.6.00 గం.లకు ప్రత్యేక అభిషేకము, అలంకారము అనంతరము శ్రీ గణపతి హోమము నిర్వహించి శ్రీ సత్యనారాయణ వ్రత పండపములో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి పూజాదికలు నిర్వహి తీర్థ ప్రసాద వితరనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో భక్తులు హాజరు అయ్యారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి. ప్రేం కుమార్ ఆదేశముల మేరకు అర్చకులు కె. సంతోష్ కుమార్, పి. శంకర్ శర్మ, ఎస్. శ్రవణ్ కుమార్, గీ శ్రీనివాస్, సిబ్బంది, వెంకటయ్య, శ్రీనివాసులు, వేను గోపాల్ తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసినారు.



## ఘనంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా 119వ్యవస్థాపక దినోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 6న, జంట నగరాల్లోని ఉన్న బ్రాంచ్లలో బ్యాంక్ ఆఫ్ ఇండియా 119వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో బ్యాంకు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ లిమిటెడ్ ఆఫర్ కింద 7.90% వార్షిక రాబడితో 333 రోజుల ఎఫ్డీ పథకాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఎఫ్జీఎంఓ జనరల్ మేనేజర్ మీడియాతో మాట్లాడుతూ, వారి విలువైన కస్టమర్లు, ఛానెల్ పార్టనర్లందరికీ ఎప్పటికీ అంతిమంగా మద్దతు ఇచ్చినందుకు హృా ఎదయపూర్వక కృాఎతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరికీ కస్టమర్లకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భక్తిభవాన్ని పెంపొందించుకోవాలి

### డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రతి ఒక్కరూ భక్తిభవాన్ని పెంపొందించుకోవాలని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటిమేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జవహర్నగర్లోని పలు మండపాలను సందర్శించి గణపతులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డిశెట్టి మహేష్, రంగా శ్రీమాన్, చందర్రావు, సాగర్, మండపాల నిర్వహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వినాయక చవితి అంటేనే పిల్లల పండుగ. గణేషుడు నిజంగా పిల్లల దేవుడే. అందుకే ఆయనంటే ఇష్టపడని చిన్నారులు ఉండరు. పిల్లలు చిన్న నాటి నుండే గణపతి కి మొక్కుతారు. ఇక హైదారాబాద్ కూకట్ పల్లిలోనీ మాధవరం నగర్ కాలనీలో చిన్న పిల్లలు మొదటి సారిగా వినాయకుడుని పెట్టుకొన్నారు. చిన్నారులు చవితి పండగకు ముందుకు వచ్చి తల్లి తండ్రుల సహాయంతో చిన్న పందిరి వేసుకొని చిన్న వినాయక ప్రతిమ పెట్టుకొన్నారు. చిన్న బడ్జెట్ అవడంతో పూజారి లేకుండానే లో పూజ విధానం తో పూజ చేసారు. భక్తి శ్రద్ధలతో ఐదు రోజుల పాటు ప్రతిమకు పూజలు చేసి నిమజ్జనం చేయనున్నారు.



మౌలాలి, మేజర్ న్యూస్: వినాయక చవితి పురస్కరించుకొని శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపాన్ని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హాజరైన ఆయనను ఉత్సవ కమిటీ నిర్వాహ కులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ కలిసి మెలిసి శాంతి సామరస్యంతో, ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

# క్యాన్సర్ హాస్పిటల్‌లో గణనాథుడుకి నందమూరి బాలకృష్ణ ప్రత్యేక పూజలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారం ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ లో స్థాపించిన గణేశుని విగ్రహానికి హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయుల ముఖ్య పం డుగలలో వినాయక చవితి ఒకటి. తల్లి రక్షణకు ప్రాణమిచ్చి, మాతృవాక్పరిపాలనా కొడుకుగా నిలిచి, తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన 'వినాయకుడు' పూజనీయుడు. వినా యకుని ఆశీస్సులుంటే, ప్రతికార్యం విజయవంతం అవు తుందని భావిస్తూ ఆ గణనాథుని సేవిం చుకొంటామని భాద్రపద శుక్ల చతుర్థి సందర్భంగా మొదలయ్యే వినాయక చవితి వేడుకల్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని కోరుకొంటూ, నా హిందూపూర్ ప్రజలకు, ఉభయ తెలుగు రాష్ట్రాలు.. దేశ విదేశాల్లోని తెలుగు వారందరికీ మరో మారు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ తో పాటు హాస్పిటల్ సీఈవో డాక్టర్ కే కృష్ణయ్య హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ ఫణికుమార్ లతోపాటు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలాలిలో...ప్రశాంతంగా షియా ముస్లింల మాతం

## జుల్జానా ర్యాలీ, షర్బత్ పంపిణీ,అన్నదానం





మౌలాలి, మేజర్ న్యూస్ : మొహర్రం 62వ రోజు (2వ రబ్బీ అవ్వల్) సందర్భంగా శనివారం రాత్రి మౌలాలిలో షియా ముస్లీంల మాతం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా "జుల్జానా " ఊరేగింపు కార్యక్రమం జరిగింది. 'హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన కుటుంబీకులు 72 మంది అనుచరులతో పాటు హుస్సేన్, ఎంతో ప్రేమగా పెంచుకున్న ఆశ్వం (గుర్రం) చేసిన ప్రాణత్యాగానికి గుర్తుగా "షియా ముస్లీంలు ' జుల్జానా..' ఊరేగింపు నిర్వహించడం ఆనవాయతీ. మౌలాలి గుట్ట వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీలో షియా ముస్లీంలు మాతం నిర్వహించి, జుల్జానా, ఇమామ్ హుస్సేన్ కుటంబీకుల వీరోచిత పోరాటం,ప్రాణత్యాగాలను స్మరించుకున్నారు. ఆనాటి యుద్ధంలో గాయపడిన 'జుల్జానా' గుర్రం త్యాగాన్ని కీర్తిస్తూ, ఓ గుర్రాన్ని ముస్తాబు చేసిపుర వీధుల్లో ఊరేగించారు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ తమ చాతిపై చరుచు కుంటూ 'మాతం' నిర్వహించారు. ఊరేగింపుగా వచ్చిన పీర్లకు స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలహారం సమర్పించారు. మౌలాలి గుట్ట, మౌలాలి కమాన్, అక్కడి నుంచి తిరిగి ఈ ర్యాలీ సాధుల్లానగర్, ఓల్డ్ మౌలాలికి చేరింది. నిర్వాహకులు మజీదే బాగ్ ఏ జెహరా వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఓల్డ్ మౌలాలిలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మల్కాజిగిరి సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షులు ఎస్ కే బాబా ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ చేశారు. మల్కాజిగిరి సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షియా ముస్లీంలు సజ్జాద్, హిమాయత్, సిజ్జు, రజాబాయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్-1లో శ్రీ గణేశా ఆహః దుర్గాదేవి మండపం ప్రారంభం

## దాత వెంకట్రాంరెడ్డిని సత్కరించిన చీమర్ల కృష్ణారెడ్డి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్-1 కాలనీలో శ్రీ గణేశా ఆహః దుర్గాదేవి మండపంను శనివారం సాయంత్రం వేద బ్రహ్మణోత్తములచే వేద మంత్రాలతో పూజ చేసి కాలనీ వాసులు, కమిటి సభ్యుల సమక్షంలో ఆర్. వెంకట్రామిరెడ్డి తో కొబ్బరికాయలు, గుమ్మడి కాయ కొట్టించి కాలనీ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇట్టం వెంకటరెడ్డి, పి. మధుసూదన్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యుల సమక్షంలో మండపం షెడ్డు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గణేష్ మహారాజ్ ఆహః దుర్గాదేవి మండపం నిర్మాణ ధాత రాంరెడ్డి వెంకట్రాంరెడ్డి ని కాలనీ వాసుల సమక్షంలో కాలనీ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. కాలనీలో శ్రీ గణేష్ అండ్ ఆహఃదుర్గామాత మండపం శ్రావణ మాసం ఆగష్టు 7వ తేదీన ముహూర్తం చేసి ఆగష్టు 11వ తేదీన పనులు ప్రారంభించి ఈనెల 7 వతేదీన పనులు పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. మండపం పూర్తి చేయడంలో చీమర్ల కృష్ణారెడ్డి, శ్రీ రాం వెంకటరామిరెడ్డి సమక్షంలోనే కాలనీ సభ్యుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా ఇట్టెం వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, కె. శ్రీనివాసరెడ్డి, పి. మధుసూదన్‌రావు, పి. రాజేందర్‌రెడ్డి ల పర్యవేక్షణలో మరి కొంత మంది కాలనీ వాసులు సభ్యులు నారాయణరెడ్డి, డి నర్సిరెడ్డి ప్రతి ఒక్కరి పర్యవేక్షణలో పనులు నెల లోపలే పూర్తి ప్రారంభించుకోవడం పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ప్రతి ఒక్కరికి కాలనీ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓస్ యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని మెహిదీ నవాబ్‌జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 600 మందిరోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. లక్ష్మణ్,కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి బి. శంకర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,సభ్యులు వైదిక్,శ్రీధర్ నాయుడు,ముఖీమ్ ఖురేషి,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నవరాత్రులలో భాగంగా కేపిహెచ్బి కాలనీ 3వ ఫేజ్ బతుకమ్మకుంట వద్ద శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ ఘణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ఘననాదునికి తొమ్మిది రోజులు పాటు వైభవంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు వేల మందికి అన్న వితరణ, మహిళల కు కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కల్చరల్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కచ్చిన్, జి ఎల్ ఎన్ రెడ్డి, చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి, మల్లి, శేషారెడ్డి రాంరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక చవితి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బజరంగ్ వినాయకుడు, శేషాద్రి నగర్ కాలనీలోని వినాయక చతుర్దాస్, వడ్డేపల్లి ఎంక్లేవ్ పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు గణేష్ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. కూకట్ పల్లి బజరంగ్ యూత్ వారు ప్రతిష్టించిన మట్టి గణపతి చాలా బాగుందని అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని సహజ సిద్ధమైన రంగులతో చేసిన గణనాథులను పూజించి పర్యావరణ రక్షణలో భాగస్వాములు కావాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు.



ఫతేనగర్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వి9 టీం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# గణనాథుడు అందరికి అష్ట ఐశ్వర్యాన్ని అందించాలి : దుబ్బాక కిషన్ రావు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; చార్ కమాన్ విశ్వకర్మ సంఘ అడోక్ కమిటీ చైర్మన్ ప్రధాన ఎన్నికల అధికారి దుబ్బాక కిషన్ రావు గారు తన నివాసంలో గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో భగవంతుడు ఆశీస్సులతో ఆయు ఆరోగ్యం మరియు అష్ట ఐశ్వర్యాలు పొందాలని కోరారు. అనంతరం వినాయకుడికి బ్రహ్మాండముగా పూజ, ప్రసాదాలు, ఆరగింపు జరిగాయి.

## ట్రైనీ జూనియర్ డాక్టర్ ఘటనలో దోషులతోపాటు సి.ఎం. మమత బెనర్జీని
# కలకత్తా నగరం నడిరోడ్డులో ఉరి తీయాలి : సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కలకత్తా నగరంలోని ఆర్.జి.కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ అండ్ ఆసుపత్రిలో ట్రైనీ జూనియర్ డాక్టర్‌ను అతి ఘోరంగా అత్యాచారం హత్య చేసిన సంఘటనకు పాల్పడిన ప్రధాన నిందితులను రక్షించడంలో, బెంగాల్‌లో చోటుచేసుకుంటున్న అన్ని తరహా అరాచకాల్లో ప్రత్యక్షంగా సహకరిస్తున్నందుకుగాను, ఈ ఘటనకు పాల్పడిన దోషులతోపాటు పశ్చిమ బెంగాల్ సి.ఎం. మమత బెనర్జీనికూడ, కలకత్తా మహా నగరం నడిరోడ్డులో ఉరి తీయాలని ప్రముఖ మహిళా మండలి నాయకురాలు, సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ట్రైనీ జూనియర్ డాక్టర్ అతిదారుణంగా అత్యా,హత్యాచారానికి గురిఅయితే,యావత్తు దేశ మంతటా అత్యాచారహత్య ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో ఒక్కసారిగా కంగుతున్న సి.ఎం. మమత బెనర్జీ ,నిందితులను కాపాడేందుకు నాటకీయ ఫక్కీలో తను అనుచరులను వెంటవేసుకుని రోడ్డుమీద నిరసన ధర్నాకు దిగి,దోషులకు తగిన శిక్ష వేయాలంటూ ధర్నాకు దిగడం సిగ్గుచేటు అని ఆమె ఏద్దేవా చేశారు. ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీలో సెక్స్ స్కాండల్,మానవ అవయవాల తరలింపు, విద్యార్థినులమీద లైంగిక వేధింపులు,డ్రగ్స్,మెడికల్ మాఫియాలకు అడ్డాగా మార్చివేయడంలో కాలేజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు అన్ని విధాలుగా అండగా నిలిచింది సి.ఎం. మమత బెనర్జీఅని ఆమె ఆరోపించారు. దేశంలోని ఏ మెడికల్ కాలేజీలో జరుగలేని అసాంఘిక,సంఘ వ్యతిరేక కార్యాకలాపాలు కేవలం ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీలో జరుగడం ఎంతో శోచనీయ మన్నారు. అభం,శుభం తెలియని ట్రైనీ జూనియర్ డాక్టర్‌కు ఇక్కడి కాలేజీలో జరుగుతున్న అన్ని కార్యకలాపాలు తెలియడంతో,ఆమెను మొదట కాలేజీ ప్రిన్సిపాల్ బెదిరించేందుకు ఎంతో ప్రయత్నం చేసినా,అందుకు ఆ ట్రైనీ జూనియర్ డాక్టర్ ఏమాత్రం భయపడకుండా గుండె ధైర్యంతో ప్రిన్సిపాల్‌ని ఏదురించడంతో,ట్రైనీ జూనియర్ డాక్టర్ మరణానికి కొన్ని రోజులముందునుంచే ఆమెను కాలేజీలో వేధింపులకు గురిచేయడం ప్రారంభించారని ఆమె చెప్పారు. ఆ తర్వాత నాటకీయ ఫక్కీలో ట్రైనీ జూనియర్ డాక్టర్‌ను ఓ పథకం ప్రకారం కళాశాల ప్రిన్సిపాల్ తన ఛాంబర్‌లోనే ఆమెపై అతి దారుణంగా అత్యాచారం జరిపించి,హత్య చేసి,ఆమె మరణాన్ని ఆత్మహత్యగా కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ చిత్రీకరించి,ట్రైనీ జూనియర్ డాక్టర్ తల్లిదండ్రులకు తగిన సమాచారం అందించారని ఆమె ఆరోపించారు. ట్రైనీ జూనియర్ డాక్టర్ అత్యాచార హత్యను ఆత్మహత్యగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ, కళాశాల ప్రిన్సిపాల్,స్థానిక పోలీసులు,జిల్లా కలెక్టర్ అంతాకల్సి కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్ర పన్నగా,బాధితురాలి తల్లిదండ్రులు నేరుగా హైకోర్టును ఆశ్రయించడంతో,అందుకు హైకోర్టు సీరియస్ అయి, ఈ కేసు విచారణను సి.బి.ఐ.కి అప్పగించడంతో ఒక్కసారిగా మమత బెనర్జీ ప్రభుత్వంలో భయం మొదలయిందన్నారు. సి.బి.ఐ. ఈ కేసును చాలా సీరియస్‌గా ధర్యాప్తును ప్రారంభించడంతో, ఒక్కోక్క ఆధారాలు బయటపడడం మొదలయిందని, ఈలోగా సుప్రీంకోర్టుసైతం ఈ కేసును సుమోటోగా స్వీకరించడమేగాక, తన 30 ఏళ్ళ సర్వీస్‌లో ఇంత చిత్ర విచిత్రమైన కేసును తాను ఏన్నడు చూడలేదని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి. చంద్రచూడ్ వ్యాఖ్యానించడమేగాక, ఈ కేసు వెనుక దాగిఉన్న నిందితుల భరతం పట్టాలని సి.బి.ఐ.కి మరింత స్వేచ్ఛను అందించడంతో మమత బెనర్జీ గుండెల్లో రైళ్లు పరుగులు పెట్టించాయని ఆమె పేర్కొన్నారు. యావత్తు భారత జాతి సిగ్గుతో తలదించుకునేవిధంగా ట్రైనీ జూనియర్ డాక్టర్‌ను ఘోరాతి ఘోరంగా అత్యాచారంచేసి,హత్య చేసిన ఘటనకు సి.ఎం. మమత బెనర్జీ నైతిక బాధ్యత వహించి,ఇతర దోషులతోపాటు సి.ఎం.మమత బెనర్జీకికూడ ఉరి శిక్ష విధిస్తేనే, ట్రైనీ జూనియర్ డాక్టర్ ఆత్మకు,నిరసనకారులకు తగిన శాంతి చేకూర్చినట్లు అవుతుందని ఆమె తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాటం మహోత్తరమైనది

- మతోన్మాద శక్తుల వక్రీకరణను తిప్పి కొట్టండి
- సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ః తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ మహోత్తరమైన పోరాటంతో ఏ సంబంధం లేని మతోన్మాదశక్తులు ఇవాళ ఈ చరిత్రకు మతం రంగును వులుముతూ హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మత చాందసవాదుల కుట్రలను వక్రీకరణను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవికత చరిత్రను ప్రజల్లో విస్తృఎత ప్రచారం చేసి తెలంగాణను లౌకిక ప్రజాస్వామ్యం వైపు నడిపించాలని ఆయన పిలువునిచ్చారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధరక్ భవన్లో సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నాలుగు భాషలుగా ముద్రించి, ప్రచురించిన బుక్లెట్ ను సురవరం సుధాకర్ రెడ్డి తన చేతుల మీదుగా విడుదల చేశారు. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట సేనాని పద్మవిభూషణ్ ,మాజీ ఎంపి రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన జరిగిన ఈ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సామాజిక శాస్త్రవేత కృాఎష్ణ ప్రసాద్, సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ, బి విజయలక్ష్మి, ఉజ్జిని రత్నాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు, ప్రజాపీడకులైన దొరలు, దేశముఖ్ లకు మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు అద్దుతున్న ఈ క్రమంలో తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాథ నేటి యువతరానికి తెలియాల్సి ఉందన్నారు. ప్రజల ఆస్తులు, మాన, ప్రాణాలకు కనీస రక్షణ లేకపోగా, మాట వినకపోతే రజకార్లు క్రూరమైన శిక్షలు విధిస్తున్న నేపథ్యంలో ఈ కష్టాల కడలి నుంచి బయటపడాలని ఆలోచిస్తున్న క్రమంలో ఆంధ్రమహాసభ ఉద్యమం ప్రారంభమైందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి, భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించిందని చెప్పారు.ఇదేక్రమంలో1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం ప్రజలు బందూకులు చేతబట్టి దొరలను గడగడలాడించారని తెలిపారు ఇలాంటి మహత్తరమైన సాయుధ పోరాట చరిత్రను అభాసుపాలు చేసి వక్రీకరించడం ద్వారా బిజెపి రాజకీయ లబ్దిని పొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ నేలలో మతం పేర చిచ్చులు రేపే బిజెపి మోసపూరితమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టడంతో పాటు సెప్టెంబర్ 11-17 మధ్య తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందామని సురవరం సుధాకర్ కోరారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ.... హైదరాబాద్ సంస్థానంలో నిరంకుశ నిజాం రాచరిక పాలనలో రజాకార్లు ప్రజలపై సాగించిన దమనఖండను వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ దిగ్గజాలు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్ధుంమొహియుద్దీన్



సారధ్యంలో ప్రజలు బందుకులు పట్టి భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగించిన రణభేరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన అంశాన్ని గుర్తించాలి . గత చరిత్ర పోరాటాలను వక్రీకరించేందుకు కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందు ముస్లింల మధ్య కోట్లాటగా చిత్రీకరిస్తున్నారని, బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన కమ్యూనిస్టు పార్టీకి తగిన గుర్తింపు రాకుండ ప్రయత్నాలు జరిగాయని, ఇంకా జరుగుతున్నాయని అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. పోరాడి సాధించుకున తెలంగాణలో కూడ హక్కుల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలోనే పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టు పార్టీ పేదలకు పంపిణీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమగ్ర భూ సర్వే చేపట్టడం ద్వారానే ప్రభుత్వ భూముల అక్రమణ,అన్యాక్రాంతం తదితర వ్యవహారాలని బయటికి వస్తాయని అన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం , సమాజ అభ్యున్నతి కోసం పోరాటలను కొనసాగిస్తూ వాటిని మరింత ప్రజలలోకి తీసుకువెళ్లడమే అమరవీరులకు నిజమైన నివాళి అన్ని తెలిపారు. సామాజిక శాస్త్రవేత కృాఎష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.... నిరంకుశ నిజాం పాలనలో ప్రారంభమైన దోపిడి, నేటికి వివిధ రూపాల్లో కొనసాగుతోందని, వాటిని అరికట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. గత 10 ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వం ఎవరీ పేరు మీద భూమి ఉందో వారికి రైతు బంధు ఇవ్వడం ద్వారా సాగులో ఉన్న రైతులను నిర్లక్ష్యం చేసి మరోసారి ఫ్యూడల్ వ్యవస్థను తెచ్చేందుకు ప్రయత్నం చేశారని తీవ్రంగా విమర్శించారు. ఎఐఎం నేత అసదుద్దీన్, బిజెపి నేత అమిత్ ఇద్దరు ఒకే వైపు అన్ని వారంత ఆదానికి బానిసలన్ని పేర్కోన్నారు. మతోన్మాదులంతా ఒకవైపు ఉన్నారని, వారికి వ్యతిరేకంగా సెక్యులరిస్టులు పోరాటాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, సిపిఐ నాయకులు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి, శేఖర్ రెడ్డి, చందు, పల్లె నర్సింహ, కలకొండ కాంతయ్య, కాంపల్లి శ్రీనివాస్, మామిడి చెట్ల వెంకటస్వామి,నెర్లకంటి శ్రీకాంత్, ఉమర్ఖాన్, చెట్టు కింద శ్రీనివాస్, కిషన్,లక్ష్మణ్, అనిల్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యకు పాల్పడిన నిందితుని అరెస్టు చేసిన పోలీసులు

### కేవలం 24 గంటల్లో నిందితుడిని పట్టుకున్న పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హత్యకు పాల్పడిన ఓ నిందితుడిని కేవలం 24 గంటల్లోనే పట్టుకుని అరెస్టుచేసి,జైలుకు పంపిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం....మంగళ్‌హాట్ సీతారాంపేట్‌కు చెందిన సయ్యద్ సాబేర్ (55)కు స్థానికంగా నివసిస్తున్న హతుడు సయ్యద్ తాజముల్ అహ్మద్‌లమధ్య తీవ్ర వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. దీంతో నిందితుడు సయ్యద్ సాబేర్ ఏట్లాగైన హతుడు సయ్యద్ తాజముల్ అహ్మద్‌ను అంతం చేసేందుకు తగిన పథకాన్ని రచించి,ఈనెల 6వ తేదిన తెల్లవారు జామున 4.44 నిమిషాలకు నిందితుడు సయ్యద్ సాబేర్ అతి దారుణంగా ఇనుప రాడ్లతో హతుడు సయ్యద్ తాజముల్ అహ్మద్‌ను హత్యచేసి పరారీ అయ్యాడు. హత్యకు గురిఅయి ఆపస్మారక స్థితిలో పడి ఉన్న విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఉదయం 8.00 గంటల ప్రాంతంలో మహ్మద్ అతీఫ్ ద్వారా తగిన ఫిర్యాదు అందడంతో తమ పోలీసులు రంగంలోకి దిగి,అన్ని సి.సి.టి.వి. ఫుటేజీలను సేకరించి,హత్యకు పాల్పడిన నిందితుడిని కేవలం 24 గంటల్లో హత్యను ఛేధించి,నిందితుని అరెస్టుచేసి,అతనివద్దనుంచి ఒక ఐరన్ పైప్,షర్ట్ అండ్ పాయింట్,సామ్‌సంగ్ ఫోన్,గెల్సా,రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి.తెలిపారు. ఈ కేసును మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ధర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదికి వాయిదా- ప్రత్యేక అధికారిణి దివ్య

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బేగంపేట్ రోడ్డులోగల మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ఈనెల 10వ తేదిన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈనెల 11వ తేదికి వాయిదా వేసినట్లు ప్రజా పాలన ప్రత్యేక అధికారిణి దివ్య ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్జీలను స్వీకరించేందుకు మంగళవారం,శుక్రవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,అయితే ఈనెల 10వ తేదిన ప్రజా భవన్‌లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగుతున్నందున మంగళవారం,10వ తేదికి బదులుగా ,ఆర్జీల స్వీకరణకు బుధవారం అనగా ఈనెల 11వ తేదికి మార్చినట్లు ఆమె తెలిపారు. ప్రజలందరు ఈ మార్పు తేదిని గమనించగలరని ఆమె కోరారు.

## విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా మెలగాలి

### - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హిందువులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన వినాయక నవరాత్రుల పండుగ వేడుకలను నిర్వహించుకునే మండపాల వద్ద విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో శుభోదయం కాలనీ నందు విద్యుత్ స్తంభం శిధిలవస్త లో ఉన్న విషయం తెలుసుకున్న కార్పొరేటర్ హుటహుటీన శుభోదయం కాలనీకి చేరుకొని పరిశీలించి, 2 కొత్త పోల్ నిర్మించాలని విద్యుత్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రారంభం నుంచి ముగిసేంత వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ తీగలు మరమ్మతులు, శిధిలవస్తా ఉన్న పోల్స్, ఎక్కడెక్కడ ఉన్నాయో సమాచారం సేకరించి నూతన పోల్స్ ను ఏర్పాటు చైయాలని ఆదేశించారు. శోభాయాత్ర జరిగే రూట్లలో విగ్రహాల తరలింపులో ఆటంకం లేకుండా అడ్డుగా ఉన్న కరెంటు తీగలు తొలగించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బసంత్, నాగేష్, బాలు, సాయి తేజ, శుభోదయం కాలనీ వాసులు నాగరాజ్, రాజు, శంకర్ వివిధ గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నగర్‌లో మట్టి గణపతి



వాసవి యువజన సేవ సంఘం ఆద్వర్యం లో కొలువైన గణనాధుడు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గణపతి నవరాత్రులలో భాగంగా యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో వాసవి యువజన సేవ సంఘం ఆద్వర్యం లో మట్టి గణపతి నీ ప్రతిష్టించారు. సంఘం ఆద్వర్యం లో గత 14ఏళ్లగా గణపతి నవరాత్రులు సాంప్రదాయబద్దంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 16వరకు నిర్వహించే ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. మట్టి గణపతి ప్రతిష్టత నవరాతులలో రంగులు హంగులతో వున్న గణపతి పూజకు యువత ఇష్టపడతారు, అది ఏదన్నా కావచ్చు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వలన వచ్చే ఇబ్బందులు కూడా లెక్కచెయ్యకుండా మరి వారి ఇష్టాన్ని ప్రదర్శిస్తారు. కానీ కొనదరు యువత అందుకు బిన్నంగా వ్యహరిస్తారు. పర్యావరణం పై ఉన్న అభిమానం తో గత కొన్ని ఏళ్లగా వాసవి సంఘం ప్రతినిధులు మట్టి గణపతులను ఉచితంగా పంచడమే కాకుండా మట్టి గణపతినే ప్రతిష్టిస్తారు. ఇలా సంవత్సరాలుగా సాగుతుంది. మట్టి గణపతి ప్రతిష్టించేందుకు సోషల్ వర్కర్ పుట్టా రామకృష్ణ హైదరాబాద్ నగరం లో చేస్తున్న ప్రచారం లో భాగంగా ఇక్కడ కూడా అవగాహన కల్పించడం తో మట్టి గణపతిని పెట్టారు. అక్కడకు వచ్చిన విజిటర్స్ నిర్వాహకుల్ని, యువతని మెచ్చుకోవడం తో తర్వాత నుంచి వరుసగా మట్టి గణపతినే పెట్టి అందరికి ఆదర్శంగా నిలుస్తూన్నారు.

గణపతి మాలాధారణ

శ్రీ కృష్ణ నగర్ " సి "బ్లాక్ లో మట్టి గణపతిని ప్రతిష్టించి పూజలు చెయ్యడమే కాకుండా నవరాత్రులలో నిష్ఠ గా ఉండేందుకు గణపతి మాల ధరించి రెండు పూటలా పూజలు ఎంతో నిష్టగా నిర్వహిస్తున్నారు. 10 మంది యువకులు తెల్ల వస్త్రాలు ధరించి బాల వినాయక యువజన సంఘం ఆద్వర్యం లో నవరాతులవేడుకలు నిర్వహిస్తున్నాం. గత పది ఏళ్లగా ఈ గణపతి కి ఎంతో పేరు వచ్చింది. ఇక్కడ యువత క్రమశిక్షణ చూసి ప్రతి ఏటా సెలబ్రెటీలు గణపతి దర్శనానికి వస్తుంటారు. ఇక్కడ గణపతి మాలని చూసి వివిధ ప్రాంతాలలో గణపతి మండపాలవద్ద మాలలు ధరించినట్టు సమాచారం వస్తుంది.

లక్ష కుంకుమ పూజ, గణపతి హెూమం.

ఈ నెల 13 వతేది శుక్రవారం లక్ష కుంకుమ పూజ , గణపతి హెూమం ఏర్పాటు చేసారు.

సాంప్రదాయ అన్నదానం సాంప్రదాయ బద్దంగా 15 – 18 రకాల వంటకాలతో నిర్వాహకులే స్వయంగా వండి అన్న సమారాధన చేస్తారు. ప్రతి ఈటా సుమారు 3000 నుండి 4000 మంది భక్తులు నగరం లో వివిధ ప్రాంతాలనుంచి వచ్చి అన్నదానం లో పాల్గొంటారు. అన్న దానం లో పాల్గొనే మహిళలకు బొట్టు పెట్టి,గంధం వ్రాసి నమస్కరిస్తూ విస్తరిస్తారు. అన్నదానం కు వచ్చే ప్రతిఒక్కరికి నమస్కరిస్తూ స్వాగితిస్తారు.లడ్డు వేలం పాట గణపతి ని పెట్టిన మొదట్లో లడ్డు ని అందరికి పంపిణి చేయడం జరిగింది. పలువురు భక్తులు విజ్ఞప్తి మేరకు కొన్నేళ్లుగా లడ్డు వేలం పాట నిర్వహిస్తున్నాం. లక్ష రూపాయలు వరకు లడ్డు ని దక్కించుకుంటున్నారు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు. నిమజ్జనం మహిళలు ధృర్వాలతో శోభాయాత్ర చేస్తూ గణపతి నిమజ్జనం చేయబడుతుంది.ఈ ఏడాది గణపతి అందుకున్న ప్రముఖులు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మన్మథుడు హీరోహిన్ హన్ను హీరోహిన్ రితూ వర్మ సినీహీరో నిఖిల్ సిద్దార్థ్ హీరో సందీప్ కిషన్ డైరెక్టర్ బోయపాటి శ్రీను ఫిల్మ్ యాక్టర్ తనికెళ్ల భరణి టీవీ హీరోహిన్ సుహాసిని మరికొందరు, ఫిల్మ్,టీవీ ఆర్టిస్టు లు తీసుకొని మట్టి గణపతిని పూజించారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత రాజు జన్మదిన వేడుకలు



మౌలాలి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ కమిటీ జాయింట్ సెక్రటరీ రాజు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను భరత్ నగర్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి, హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. వారందరి సమక్షంలో రాజు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ ను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీధర్ ఆయనకు కేక్ తినిపించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజు మాట్లాడుతూ..తన పుట్టినరోజు వేడుకలో పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాలనీ వాసులకు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నిరంతరం తాను మీ అందరికీ అందుబాటులో ఉండి, స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కోసం తన శాయశక్తులా పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈ.బాల స్వామి, ఏ.మదన్, సీహెచ్ కృష్ణ, జానీసాగర్, ఎండీ హనీఫ్, సత్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుకొండలస్వామిపై 7 భక్తిగీతాల పుస్తకాలను పూర్తిచేసిన 'బండారుపల్లి'

## భక్తితోనే జీవితం సఫలం–డా.కేవీరమణాచారి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శ్రీమాన స ఆర్ట్ థియేటర్స్‌వ్యవస్థాపక కార్యదర్శి రఘుశ్రీ ఆధ్వర్యంలో బండారుపల్లి రాసిన 2 ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు. బండారుపల్లి రామచంద్రరావు రచించిన –1.ఆత్మీయ రూప,ఆనందప్రద శ్రీశ్రీనివాస శర ణు మంజరి, 2.ఆప్తరూప,అభయ వరద ఏడు కొండల శ్రీవెంకటేశ్వర శరణు మంజరి–రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీరమణాచారి క్యాంపుకార్యాలయం లో ఆధ్యాత్మిక పరిమళాలతో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. గతంలో వెంకటరమణుడిపై 5 పుస్తకాలను బండారుపల్లి రచించగా ఈ రెండు భక్తిగేయాలసంపుటిలతో మొత్తం ఏడు కొండలస్వామికి ఏడుపుస్తకాలతో భక్తనీరాజనం చేసిన్నట్లయింది.ఈ సందర్భంగా డా.కేవీరమణాచారి మాట్లాడుతూ భక్తిని మనసు నిండానింపుకున్న రుషిలాంటి కవి బండారుపల్లి అని కొనియాడారు. భక్తే అన్ని సమస్యలకు పరిష్కారాన్ని చూపుతుందని భక్తినిప్రతి ఒక్కరూ తమ దినచర్యగా చేసుకోవాలని అన్నారు.అరిషడ్వర్గాలు–6,పంచేద్రియాలు–5,పురుషార్థాలు–4,గుణాలు–3,దైదీభావన–2,మంచితనం–1..ఇలా ఈ ఆరుఅంశాలపై ధర్మం వైపు నిలిచినవారు ధన్యులని డా.కేవీ అన్నారు. 'స–త–ర' ల సమ్మేళనం 'స్త్రీ'ని దైవంగా భావించాలని ఆయన కోరారు.మనసంతా ,జీవితమంతా భక్తితో నిండి గొప్ప పుస్తకాలను భక్తిసాహిత్యానికి బండారుపల్లి అందించారని డా.కేవీ అభినందించారప్రముఖ విద్యావేత్త, రచయిత్రి డా.పి.లలితవాణి మాట్లాడుతూ 'నీకు ఉన్న నామాలు వెయ్యి, మా కున్న కోరికలు ఒక వెయ్యి'అని దైవాన్ని నేటి భక్తులు ప్రార్థిస్తున్నారని చమత్కరించారు.ఈపుస్తకంలోని గేయాల విశిష్టతను,పదప్రయోగాన్ని, సాహితీప్రయోగాల్ని సవివరంగా విశ్లేషించారు.తిరుమల వైద్యుడని శ్రీనివాసుణ్ణి కవి అనడం సత్యమని, కేవలం స్మర ణంతోనే ఈ దైవం మనల్ని కరుణిస్తాడని అన్నారు.'సర్వభక్తరక్షాదక్షకుడు' ఆ ఏడుకొండలవాడని ఆమె అన్నారు.సకల తత్వ నిధుడు, అడుగడుడు దండాలవాడని ఆ స్వామని కవి వర్ణించడం ఆనందంగా ఉందని 'నేటినిజం' బైసాదేవదాసు అన్నారు.భక్తకవి వసంతుడు బండారుపల్లి ని ఆయన అభివర్ణించాడు.ః.జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక వేత్త, అధ్యాపకుడు , గొప్ప దానశీలుడు బండారుపల్లి రామచంద్రరావు అని ప్రశంసించారు.బండారుపల్లి కుటుంబసభ్యులు, సాహితీఅభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పల్గొన్నారు.

## లక్ష్మీ నగర్‌లో గణనాధునికి ప్రత్యేక పూజలు



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ, ఫేస్ – 2 లో వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మండపంలో గణనాధునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు వగ్గు కార్తీక్, వగ్గు సాయితేజ, వగ్గు సాయిచరణ్, వెంకట్, అవినాష్, చిందం అజయ్ కుమార్, హర్ష, మిట్టపల్లి రాకేష్ గౌడ్, మిట్టపల్లి నిఖిల్ గౌడ్, మిట్టపల్లి రాహుల్ గౌడ్, మిట్టపల్లి యశ్వంత్ గౌడ్, పృధ్వి, అప్పాల జస్వంత్, నవీన్ వర్షిత్, సాయినాథ్, సంతోష్, బిట్టు, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పైన తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

### మాల మహనాడుజాతీయ అద్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ

హైదరాబాద్/మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరిత వర్గీకరణ నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జీలచేత కులాల గణన చేసిన తర్వాత ఆర్థిక సామాజిక, రాజకీయ కోణంలో, సర్వే చేయాల్సిన ఆవశ్యకత ప్రభుత్వం పై ఉందని. ఆయన గుర్తు చేశారు..తమ రాజకీయ ప్రయోజనాల కోసం తొందర పడి రేవంత్ ప్రభుత్వం. మాదిగ దండోర నాయకులు వక్రించి వాళ్లు చెప్పిన కథలు విని వర్గీకరణ అంశం పైన ప్రభుత్వం ముందడుగు వేస్తే తెలంగాణ ప్రభుత్వంపై తిరగుబాటు తప్పదని పబ్బతి హెచ్చరించారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు

సైఫాబాద్/మేజర్ న్యూస్ : ప్రశాంత వాతావరణం లో గణేష్ ఉత్సవాలు ప్రజలు నిర్వహించు కోవాలి భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకటరాజేశ్వర్ రావు అన్నారు.నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా నగరం లోని అంబర్ పేట లో వినాయక మండపం విద్యుత్తు షార్ట్ కట్ కారంగా దగ్ధం కావడం విచారకరమన్నారు. మండపాల వద్దకు భక్తులు, పిల్లలు అధిక సంఖ్యలో రావడాన్ని దృష్టిలో పెట్టుకుని అక్కడి నిర్వహకులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలని, దీనిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ప్రర్వ వదినాల్లో నిరంతరం కొనసాగాలని సూచించారు.



వివేకనంద నగర్ కాలనీ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు ముఖ్య అతిధులుగా హాజరై వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు, వడ్డేపల్లి ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు, వినాయక కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



వినాయక చవితి వేడుకల్లో భాగంగా మన అసోసియేషన్ వినాయక మండపానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అసోసియేషన్ తరపున వినాయకుని విగ్రహాలను బాలాజీ నగర్ కాలనీలో పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పర్యావరణహితంగా వినాయక చవితిని మన అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయమని కొనియాడారు. ఈ సందర్భంగా మన అసోసియేషన్ తరపున శ్రీనివాస్ గౌడ్ సన్మానించి మెమెంటో ను అందచేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ పెద్దలు మన అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సురక్షిత నీరు

## మియాపూర్‌లో మంచినీటి సరఫరా నల్లాను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





మియాపూర్ మేజర్ న్యూస్ : ప్రతి ఇంటికి మంచి నీటి నల్ల కనెక్షన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ ఏలియన్స్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన మంచినీటి నల్లా సరఫరాను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీరు అందించడమే ధ్యేయమని అన్నారు.ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీరు అందించడమే ధ్యేయమని అన్నారు.పాత పైప్ లలో మురికి నీరు కలుస్తున్నాయని కాలనీ వాసుల కోరిక మేరకు నూతనంగా మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరబోయిన రాజు యాదవ్ , ప్రసాద్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్ , సీహెచ్ రాజు యాదవ్, పవన్, ఏలియన్స్ ఎలైట్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు డింపి గోయల్ , షమీ పౌల్, మాణిక్యం గౌడ్, కృష్ణ కూచిపూడి,ప్రవీణ్, సప్త రిషి, ఏ ఎస్ నారాయణ, సుమంత్, రాజన్ కుమార్, కృష్ణ చైతన్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో... కార్పొరేటర్ దంపతులు



మౌలాలి, మేజర్ న్యూస్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తన నివాసంలో మట్టి గణనాధుని ప్రతిష్టించి స్వామి వారిని పూజించారు. అనంతరం ఆమె, డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించి, స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు ఆమె గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పీబీ కాలనీ ,ఆర్టీసీ కాలనీలలో వివిధ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుడి మండపాలను బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజకు హాజరైన ఆయనను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డివిజన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## యుపిఎస్సీ మెయిన్స్‌లో విజయం సాధించేందుకు మానసికంగా సిద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః యు.పి.ఏస్సీ.మెయిన్స్‌లో విజయం సాధించేందుకు అభ్యర్థులు మానసికంగా సిద్ధం కావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం హైదరాబాద్ బంజారహిల్స్‌లోని తెలంగాణ ఏస్సీ స్టడీ సర్కిల్‌లో యు.పి.ఏస్సీ. సివిల్ సర్వీసెస్ మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో నిర్వహించిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2023-24 సంవత్సరంలో 27 మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ ఏగ్జామినేషన్స్‌లో క్వాలిఫై అయి 21సెప్టెంబరు,2024 రోజున నిర్వహించనున్న మెయిన్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులతో టి.ఎస్.ఏస్సీ స్టడీ సెంటర్లో జిల్లా కలెక్టర్ ఇంట్రాక్ట్ అయినారన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రిలిమ్స్ క్లియర్ చేసినందుకు అభ్యర్థులను అభినందించారు. వివిధ అంశాలపై అభ్యర్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చి మార్గదర్శకతం,ప్రేరణ కల్పించారు. అభ్యర్థులు ప్రతి సబ్జెక్టును విశ్లేషించి,ప్రశ్నలను అంచనా వేసి సిద్ధం చేసుకుని మంచి మార్కులు స్కోర్ చేయడానికి సబ్జెక్ట్ పై పూర్తిగా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ప్రశ్నకు రాయడానికి సమయం పరిమితిని చేసుకోవాలని,అభ్యర్థులు అడిగిన సందేహాలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. ఏస్సీ స్టడీ సెంటర్ హైదరాబాద్ డైరెక్టర్ ఏ. నరసింహారెడ్డి,స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ సర్వయ్య,లైబ్రేరియన్,ప్రిలిమ్స్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## టీపీసీసీ నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వారి సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేసారు.

## శ్రీ గణేష్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ ; శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నేడు కంటోన్మెంట్ లోని వివిధ గణేష్ మండపాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తానే స్వయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, పండుగ యొక్క విశిష్టతను కాపాడుతూ భావితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. పండుగను ఘనంగా జరుపుకోవడం కోసం రేవంత్ ప్రభుత్వం మండపాలకు ఉచిత విద్యుత్ ను ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్ ,బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ యాదవ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాన్ ది స్కూల్‌లో ఘనంగా స్వ పరిపాలనా దినోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రజ్ఞాన్ ది స్కూల్ లో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని (ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకుని పాఠశాలలో స్వ పరిపాలనా దినోత్సవం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 10వ,తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు.ఆతర్వాత పిల్లలు మాట్లాడుతూ ప్రతిరోజూ తాము ఉపాధ్యాయులను ఎంతగా విసిగిస్తున్నామో వారు పడేటటువంటి ఆందోళన ఎలా ఉంటుందో ఈ ఒక్కరోజు తాము అనుభవపూర్వకంగా తెలుసుకున్నాము.ఇకనుంచి మేము ఉపాధ్యాయులు చెప్పిన మాట వింటామని ఆప్రకారం నడుచుకుంటామని చెప్పారు. పాఠశాల యాజమాన్యం అరుణ్ సూర్య ,శకుంతల, నళిని గార్లు విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు.

సూర్య

మల్కాజిగిరి జోన్ ఇన్‌ఛార్జ్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# హైదరాబాద్లో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల

## – ఓరల్ ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్ తో రికవరీ – మెడికల్ సేఫ్టీ సైన్సెస్ రెస్టోరేటివ్ డాక్టర్ ప్రీతి ఠాకోర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్లో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల అధికంగా ఉందని మెడికల్ సేఫ్టీ సైన్సెస్ (ఇండియా) రెస్టోరేటివ్ అండ్ డైజెస్టివ్ హెల్త్ (ఏపీఏసీ), కెన్వ్యూ హెడ్ డాక్టర్ ప్రీతి ఠాకోర్ తెలిపారు. రుతుపవనాలతో హైదరాబాద్లో సీజనల్ ఫ్లూ, ఇన్ఫ్లుఎంజా ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు పెరుగుతూ ఉన్నాయన్నారు. వైరల్ జ్వరాలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తితో ఆరోగ్య నిపుణులు రికవరీ ప్రక్రియకు ద్రవాలు, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చెప్తున్నారని తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డేటా ప్రకారం, మార్చి 2023లో ఇదే విధమైన స్పైక్ గుర్తించబడిందన్నారు. హెచ్1ఎన్1, హెచ్3ఎన్2 వంటి జాతులు ప్రధాన సహాయకులుగా ఉన్నాయని పేర్కొన్నారు.

జలుబు, దగ్గు, ఇతర వైరల్ యూఆర్టీఐల వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సమయంలో, జ్వరం ప్రేరేపిత కారణంగా శరీరం తరచూ ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను కోల్పోతుందన్నారు. అనారోగ్యం డీహైడ్రేషన్ కు దారి తీస్తుందన్నారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే కోలుకోవడం ఆలస్యం కావచ్చన్నారు. ఓఆర్ఎస్ఎల్ వంటి ఎలక్ట్రోలైట్ పానీయాలు కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను తిరిగి నింపడంలో సహాయపడుతాయని తెలిపారు. ఇవి శాస్త్రీయంగా రూపొందించబడ్డాయన్నారు. ఇవి కండరాల పనితీరుకు తోడ్పడతాయని తెలిపారు. జింక్, సెలీనియం వంటి సూక్ష్మపోషకాలు రోగ నిరోధక పనితీరుకు అదనంగా మద్దతు ఇస్తాయన్నారు.

## టి.పి.సి.సి.అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుభాకాంక్షలు తెలిపిన కె. వేంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్,ఏమ్మెల్సీ బి. మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఏ.ఐ.సి.సి. నాయకత్వం ఆయనను టి.పి.సి.సి.నూతన అధ్యక్షులుగా నియమితులయిన సందర్భంగా పాతబస్తీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌ఛార్జీ కె. వేంకటేష్ ప్రత్యేకంగా నూతన టి.పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కె. వేంకటేష్ మాట్లాడుతూ మహేష్‌కుమార్‌గౌడ్ తన రాజకీయ ప్రస్థానం మొదలైన నాటినుంచి నేటివరకు పార్టీకి అంకితభావంతో పనిచేసి,పార్టీకి విధేయునిగా ఉంటూ పార్టీని విజయపథంలో నడిపించడంలో తన వంతు పాత్రను సక్రమంగా నిర్వహించారని ఆన చెప్పారు.

## ప్రజలందరికీ గణనాధుని ఆశీస్సులు అందాలి – అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; శ్రీ వినాయక చవితి పండుగ సందర్భంగా ఓల్డ్ భోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక పూజలు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, అత్తిలి మల్లికార్జున్ గౌడ్,డివిజన్ నాయకులు మరియు స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవినాయకచవితి పండుగను పురస్కరించుకుని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి,అందరికి వినాయక చవితి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండిత్ గణేష్ జోషి ప్రత్యేకంగా వినాయకుడికి పూజలు,అర్చ,హారతి కార్యక్రమాన్ని నిర్వహించి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను ఆశీర్వదించారు.

## వినాయకుడు ఆది అంతం లేని ఆనందమయ తత్త్వమూర్తి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయకుడు ఆది అంతం లేని ఆనందమయ తత్త్వమూర్తి అని, అకుంఠిత దీక్షతో భక్తిప్రపత్తులతో కొలవాలేగాని, కోరిన కోరికలను సకల సౌభాగ్యాలను ప్రసాదించే దేవుడని కొలన్ శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. వినాయక చవితి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, జీవన్ రెడ్డిలు ఆదివారం జర్నలిస్ట్ కాలనీ లోని వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి పైన ఉండాలని కోరుకోవడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు గోవిందరావు, పితాని శ్రీనివాస్, దేవేందర్, లాలయ్య, గుప్తా, కృాఎష్ణారావు, మారుతి సాగర్, మల్లీ ఖార్జున్, రాము యాదవ్, సత్యన్నారాయణ, లక్ష్మణ్, జీతయ్య, గురవయ్య, శ్రీకాంత్, ఉదయ భాస్కర్, దాలు నాయుడు, సుధాకర్ రెడ్డి, వెంకట రావు, మహేష్, గణేష్, కాలనీ వాసులు, భక్తులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు....

## ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు

# లే అవుట్లు తొలగించిన హైడ్రా



హైదరాబాద్, మేజర్ న్యూస్, (సిటీ బ్యూరో): హైదరాబాద్ ట్రైసిటీలోని చెరువులకు సంబంధించి ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలతో ,పాటు లేఅవుట్లను హైడ్రా విభాగం ఆదివారం కూల్చి వేశారు. హైదరాబాద్ ట్రై సిటీ పరిధిలో ని చెరువుల్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలపై హైడ్రా విభాగం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైడ్రా విభాగం అధికారులు స్థానిక రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, పోలీసుల ఆధ్వర్యంలో మాదాపూర్ లోని సున్నం చెరువు ఎఫ్. టి. ఎల్ పరిధిలో నిర్మిస్తున్నటువంటి నాలుగు అంతస్తులు, రెండు అంతస్తుల భవనాలు ,ముప్పైకిపైగా షెడ్లను అధికారులు కూల్చివేసి పది ఎకరాల చెరువు భూమిని అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఇదే రీతిలో దుండిగల్ కొత్వా చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి పదకొండు డూప్లెక్స్ విల్లా భవనాలను అధికారులు తొలగించి రెండు ఎకరాల చెరువును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో అమీనా పూర్ పెద్ద చెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలోని యాభై ఒక ఎకరాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రోడ్లను సైతం ఆక్రమిస్తూ, పద్మావతి నగర్ లో ఏర్పాటు చేసిన అక్రమ లేవుట్ కు సంబంధించిన ప్రహరీ గోడతో పాటు రెండు సెక్యూరిటీ గదులను అధికారులు తొలగించారని హైడ్రా కమిషనర్ ఏ. వి. రంగనాథ్ వెల్లడించారు. ముఖ్యంగా నగరవాసులు ఇకపై తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకొనే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా వ్యహరించాలని ప్రధానంగా అపార్ట్మెంట్లు, వ్యక్తిగత ఇండ్లు అలాగే స్థలాలు కొనుగోలు చేసే ముందు ఇవి ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలో వుందా లేదా అని ముందుగా ప్రజలు నిర్ధారించుకొవాలని హైడ్రా కమిషనర్ ప్రజలకు సూచించారు.



## ఇమాంపురాలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మధిర సత్యనారాయణ



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః వినాయక చవితిని పురస్కరించుకుని జియాగూడ ఇమాంపురాలో నవ భారత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25కిలోల లడ్డును సమర్పించిన శివకుమార్‌ను ఆయన ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు జి. వినయ్‌కుమార్, వై.జస్వంత్‌కుమార్,ఎం.మహేష్‌బాబు,డి. సంతోష్‌కుమార్,ఎం. సురేందర్,బి. శివకుమార్,ఏ.గౌతమ్,ఏ.నరేష్,ఎస్.అర్జున్, సి. నర్సింగ్‌రావు, డి. ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన చీఫ్ గా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. మేజర్ న్యూస్ కొంపల్లి




రవీంద్ర భారతి లో హీరో సుమన్ చేతుల మీదుగా జూనియర్ ఆర్టిస్ట్ అధ్యక్షులుగా మీ స్వామీగౌడ్ బంగారు నంది అవార్డు అందుకున్నారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# మహాగణపతికి తొలి పూజ చేసిన సీఎం రేవంత్

▶▶ 75 అడుగుల కండువా, జంధ్యం, కరికమాల అందజేసిన పద్మశాలి సంఘం ▶▶ మధ్యాహ్నం ఏకదంతుని దర్శించుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ▶▶ జన సంద్రోహరంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ మహాగణపతికి తొలి పూజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహా గణపతికి 75 అడుగుల కండువా, జంధ్యం, గరికమాలను సమర్పించారు. ఖైరతాబాద్ లోని రాజ్ దూత్ చౌరస్తా నుంచి చేనేత కార్మికులు ప్రత్యేకంగా రూపొందించిన 70 అడుగుల కండువా, జంధ్యం, గరికమాలను ఊరేగింపుగా గణపతి చెంతకు తీసుకువచ్చారు. ప్రత్యేక గుర్రపు బగ్గీలో వీటిని ఉంచి ఒగ్గు డోలు కళాకారులు, సాంప్రదాయ నృత్యాలు నడుమ గణపతి చెంతకు చేర్చారు. అత్యంత భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి వెంకటేశ్వర్లు, దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ శ్రీధర్, తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సంఘం అధ్యక్షులు కదారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి, గుర్రం కొండయ్య తదితరులు హాజరయ్యారు. 70 వ సంవత్సరం వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ 70 అడుగుల ఎత్తులో సప్తముఖ గణపతిని ఏర్పాటు చేశారు. ఏడు ముఖాలతో 14 చేతులతో మహాగణపతి అల్లంత ఎత్తున ఏకదంతుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్యమంత్రి తొలి పూజ అనంతరం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గౌరీ తనయుని దర్శించుకున్నారు.

పటిష్ట బందోబస్తు మహాగణపతి దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పోలీసులు పట్టిష బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 600 మంది పోలీసులు బందోబస్తు వీధుల్లో నిమగ్నం అవుతున్నారు. వీరికి తోడు గణేష్ ఉత్సవ సమితి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సైతం నియమించింది.సీసీ కెమెరాలతో పరివేక్షణ మహా గణపతి చెంతన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా సిసి కెమెరాలతో ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను సైతం ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉన్న పోలీసులకు సీసీ కెమెరా విజువల్స్ ద్వారా ఎక్కడైనా ఇబ్బందుల

## చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్యరూపకం ప్రదర్శన 10న



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ జీవితాన్ని కూచిపూడి నృత్యరూపకంగా ఈనెల 10న రవీంద్రభారతిలో ఆవిష్కృతం అవబోతుంది.సంగీత నాటక అకాడమీ,రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ డా.అలేఖ్య పుంజాలబృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుంది.ప్రముఖ గేయరచయిత డా.వడ్డేపల్లి కృష్ణ రచనా సహకారం అందించారు.డా.అలేఖ్యపుంజల ఈ నృత్యరూపకంలో ఐలమ్మ పాత్రను పోసించారు. దర్శకత్వం వహించారు. రాష్ట్రసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథులుగా హాజరుకాబోతున్నారు.

## రవీంద్రభారతిలో 'సత్యసంగీత' సందడి..!



అధ్యక్షులు ఓంకార్ రాజు నిర్వహణలో సత్యసంగీత ఇంటర్నేషనల్ సేవా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ స్ఫూర్తి పురస్కారాలు రవీంద్రభారతిలో ప్రదానం చేసారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను పురస్కరించుకుని ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.పీసీసీ అధ్యక్షులు మహేశ్‌గౌడ్ , వకుళాభరణం కృష్ణమోహన్(బీసీ కమిషన్),సంస్థ కోఆర్డినేటర్ శైలజ పాల్గొన్నారు.శ్రీకృష్ణ తులాబారం నాటికతో పాటు పాటల విభావరిని నిర్వహించారు.
-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## చిన్నారులకు ఆటల పోటీలు





హైదరాబాద్, మేజర్‌న్యూస్: వినాయక నవరాత్రుల సందర్భంగా జూబ్లీహిల్స్ నియోకవర్గం పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలోని చిన్నారులకు ఆదివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి పరుగు పందెం, షటిల్, చెస్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు కిలారి మనోహర్, కార్యదర్శి సత్యనారాయణ, కమిటీ నేతలు బాపయ్య చౌదరి, రజిని, గఫార్, సయ్యద్ చాంద్, జగన్ తదిరులు ఈ పోటీలను పర్యవేక్షించారు.

## పిసిసి నూతన చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ కు నూతన అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వట్టికూటి రామారావు గౌడ్, మధు గౌడ్, ప్రవీణ్, వినోద్ లతో కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం రామన్ గౌడ్ మాట్లాడుతూ... మహేష్ కుమార్ గౌడ్ 40 ఏళ్ల అవిశ్రాంత కృాఎషికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభించిందని అన్నారు. బీసీ బిడ్డ పిసిసి చీఫ్ కావడం తమలాంటి వారందరికీ ఆదర్శమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుంది అనేదానికి మహేష్ కుమార్ గౌడ్ దక్కిన గౌరవమే నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో డెవలప్మెంట్ పరుగులు తీస్తున్న సమయంలో తన ఆప్తమిత్రుడుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడిగా నియమితులు అవ్వడం రాష్ట్ర ప్రజలకు శుభ పరిణామం అని అన్నారు. విద్యార్థి నాయకునిగా ఎన్ ఎస్ యు ఐ నుంచి ఎమ్మెల్సీగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, నేడు పీసీసి అధ్యక్షుడిగా తన పోరాటం అందరికీ ఆదర్శనీయమన్నారు. నమ్ముకున్న పార్టీకి శక్తి వంచన లేకుండా తాను చేస్తున్న కృాఎషిని పార్టీ అధిష్టానం గుర్తించి, తనని ఈ స్థాయిలో నిలబెట్టిందని అన్నారు. బలమైన సామాజిక వర్గానికి చెందిన బీసీ బిడ్డ నూతన పిసిసి చీఫ్ గా ఎన్నికవ్వడంపై రాష్ట్ర మంత్రులు ,ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వాడవాడల ఘనంగా గణనాథుని మండపాలు....



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: వాడవాడలా ఘనంగా భక్తజన అగ్రేశ్వరుడు లంబోదర వినాయకుడి మండపాలను ఏర్పాటు చేసి భక్తులు ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. శ్రీకృాఎష్ణ నగర్ ఏ బ్లాక్ లోని మార్కెట్ ఏరియా లో వినాయక భక్త ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మండపం లో మండప నిర్వాహక కమిటీ ఆధ్వర్యలో మొదటి పూజ ను నిర్వహించారు.అనంతరం భక్తులకు స్వామి వారి తీర్ధ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో కమిటీ ప్రధాన కార్యదర్శి అర్. వేణు గోపాల్ , ఉపాధ్యక్షులు డి. శ్యామ్ బాబు ,వి.కనకయ్య గౌడ్, కోశాధికారి ఎస్. గాలయ్య ,ప్రసాద్ రాజు ,శాసనాల సురేష్ ,కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామయ్య , న్యాయవాది జీవన్ కుమార్ , మురళీధర్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసిన సురేష్ యాదవ్



మౌలాలి, మేజర్ న్యూస్ : టీపీసీసీ నూతన చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, శ్రీశైలం దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు బోనగిరి సురేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన, మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి, మోమెంటోను అందచేసి, శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోనగిరి సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని సామాజిక వర్గాల వారికి సముచిత పదవులు లభిస్తాయన్నారు. ఎన్ ఎస్ యులో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అంచలంచెలు గా ఎదుగుతూ, వివిధ పదవులు అలరించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి మహేష్ కుమార్ గౌడ్ అంకిత భావంతో పనిచేశారని ఈ సందర్భంగా తను చేసిన సేవలను కొనియాడా రు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలకు మంచి గుర్తింపు లభించిందని, ఆయనను పీసీసీ అధ్యక్ష పదవి వరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు టీపీసీసీ నూతన రధసారధి మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని సురేష్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## బి.ఆర్.ఎస్. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన పార్టీ సీనియర్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నేత,హైదరాబాద్ పార్లమెంట్ కన్‌టెస్టెడ్ మెంబర్,గోషామహల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ బి.ఆర్..ఎస్. పార్టీ సభ్యత్వానికి,పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఈమేరకు ఆదివారం ఆయన గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గం ప్రజలతోపాటు,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో తాను బి.ఆర్.ఎస్. పార్టీ సభ్యత్వానికి,పార్టీ పదవులకు రాజీనామా చేయడం జరిగిందన్నారు. త్వరలో తన భవిష్యత్తు కార్యచరణ నిర్ణయాన్ని తనను నమ్ముకున్న అభిమానులు,శ్రేయోభిలాషులతోకల్సి చర్చించి, త్వరలో తగిన నిర్ణయం తీసుకుంటానని ఆయన చెప్పారు. తనకు స్థానిక ప్రజల బాగోగులే ఎంతో ముఖ్యమని, అందుకే తాను ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలు తనమీద ఎంతో నమ్మకం ఉంచి,తనకు అన్ని విధాలుగా సహకరించి,అన్ని వేళ లా అండగా నిలుస్తున్న ఆత్మీయులకు,పార్టీ శ్రేణులకు,స్థానిక ప్రజలకు,అభిమానులందరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బాధ్యులెవరు-ఎవరిదీ పాపం

- సున్నం చెరువు పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- హైడ్రాపై మధ్య తరగతి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- వ్యతిరేకతతో వెనక్కి తగ్గిన హైడ్రా
- నూతన నిర్మాణాలను మాత్రమే కూలుస్తామన్న హైడ్రా
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలు, స్థలాలు కొనవద్దని హైడ్రా సూచన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్, అల్లాపూర్ డివిజన్‌లలో ఉన్న సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెలకొన్న అక్రమ నిర్మాణాలను ఆదివారం ఉదయం గట్టి పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఈసందర్భంగా హైడ్రా బాధితులు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని కనీసం కొంత మేర సమయం కూడా ఇవ్వలేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కూల్చివేతలు ఆపాలని ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే బాధితులను నిలువరించి అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. వివరాలు పరిశీలిస్తే ఐదు దశాబ్దాల క్రితం సుద్దలవాని చెరువుగా పిలువబడే ఆ చెరువే కాలక్రమేణా సున్నం చెరువుగా మారింది. ఈ సున్నం చెరువు పరిధి సుమారు 25 ఎకరాలు ఉండగా నేడు 13 ఎకరాలు మాత్రమే మిగిలింది. మిగతా చెరువు కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలకు నెలవుగా మారి ంది. చాలా కాలనీలకు అప్పట్లో తాగునీరందించిన ఘనత ఈ చెరువుకు ఉంది. నేడు కాలుష్యానికి ఆస్కారంగా మారింది. పద్మావతీనగర్ సమీపంలో ఉన్న ఈ చెరువును అప్పట్లో అధికారులు వినాయక చవితి, బతుకమ్మ పండుగలకు మాత్రమే సందర్శించే వారు. మిగతా సమయాల్లో పట్టించుకునే నాధుడే లేకపోవడం వల్ల కబ్జాలకు నెలవుగా మారింది. మధ్య తరగతి ప్రజలు రూపాయి రూపాయి కూడగట్టుకుని సొంత ఇల్లు కలను నెరవేర్చుకోవాలనే బలహీనతను ఆసరాగా తీసుకొని కొంతమంది బడా బాబులు చెరువులను సైతం పూడ్చి అమ్మకాలు చేపట్టారు. సొంత ఇల్లు నెరవేరిందని ఎన్నో ఏళ్ల నుండి సంతోషంతో గడుపుతున్న సమయంలో ప్రస్తుతం హైడ్రా తన పంజా విసరడంతో దిక్కుతోచని స్థితిలో మధ్య తరగతి ప్రజలు తమ గోడును వ్యక్తం చేస్తున్నారు. అసలు దీనంతటికి బాధ్యులెవరు ఎవరిదీ పాపం అని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు చెరువులను కాపాడే తరుణంలో మొదటి నుండే ఎఫ్టీఎల్ పరిధి వరకు కంచెవేసి బోర్డులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ నియమాలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని నిబంధనలు అమలు చేసి ఉండిఉంటే మాకీ పరిస్థితి వచ్చి ఉండేది కాదని బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా తీసుకున్న నిర్ణయం సరైనదే అయినప్పటికీ నగరంలో దాని చర్యల మూలంగా అధిక నష్టం జరిగేది మధ్య తరగతి ప్రజలకేనని కొంత మంది పరిశీలకుల అభిప్రాయం. కావున పేద ప్రజలకు అన్యాయం జరగకుండా హైడ్రా తన నిర్ణయంలో మార్పులు చేర్పులు చేసి వ్యవహరిస్తే పేద ప్రజల మేలు చేసిన ప్రభుత్వంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## అనాధలకు పుస్తకాల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జగడం రామక్రిష్ణ తల్లి స్వర్గీయ జగడం గంగమ్మ జ్ఞాపకార్థం ఆదివారం ఎల్బీనగర్‌లోని అనాధ విద్యార్థి గృహంలో సుమారు150 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత రామక్రిష్ణ దంపతులు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి చదువులు చదివి దేశానికి సమాజానికి ఉపయోగపడాలని, దేశం గర్వించే ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బొగ్గు సురేష్, మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, సిద్దార్ధకుమార్, సంధ్య బొగ్గు, శ్రీ దేవి, చేపూరి సునీత, వీరబధ్రరావు, నాగభూషణం, హరిప్రసాద్, సుమలత, శివారెడ్డి, నికితరెడ్డి, చంద్రశేఖర్, ప్రభావతి, ఉమామహేశ్వర్‌రెడ్డి, జె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం కాలనీలలో గణనాధులను దర్శించుకున్న కార్పోరేటర్ రాగుల

### ప్రత్యేక పూజలు - కార్పోరేటర్‌ను సత్కరించిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన గణనాధులను కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వరర్‌రెడ్డి దర్శించుకొని గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఎఫ్‌సిఐ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఎఫ్‌సిఐ కాలనీ యూత్, మల్లికార్జుననగర్ కాలనీ అసోసియేషన్, క్రిస్టియన్ కలనీ అసోసియేషన్‌ల వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు కార్పోరేటర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాంరెడ్డి, అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు సాయికిరణ్, అనిల్, జస్వంత్, బాల్‌రెడ్డి, హరేందర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, నిరంజన్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీకి అలీ మస్కతీ ఘన సన్మానం



చార్మినార్, మేజర్ న్యూస్:ఇటీవల కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆమేర్ అలీ ఖాన్ ను పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నేత అలీ మస్కతీ ఘనంగా సన్మానించారు. ఆదివారంనాడు ఎమ్మెల్సీ అమేర్ అలీ ఖాన్ ను అలీ మస్కతీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమేర్ అలీ ఖాన్ ను అలీ మస్కతీ ఘనంగా సన్మానించారు. పాత బస్తీ పురోగతికి, మరీ ముఖ్యంగా పేద ముస్లింల అభ్యున్నతికి పాటుపడాలని అలీ మస్కతీ కోరారు.

## మోక్షగతిని ప్రసాదించేవాడు వినాయకుడు : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ అన్ని శుభ కార్యాలకి ముందు గణపతి పూజ తప్పక ఉంటుందని, వినాయకుడు మోక్షగతిని ప్రసాదించేవాడని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రగతి నగర్ నందు సౌమ్య మెడికల్ దగ్గర శ్రీ వాసవి సేవక్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి నగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి పైన ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్, కమిటీ సభ్యులు వెంకటేష్, మురళి, శ్రవణ్, అనిల్, వంశీ, వినయ్, హరి, సనత్, సదాశివరావు, రమేష్, సొలస రమేష్, తేజ్ ప్రకాష్, శివ, లక్ష్మణ్ ప్రసాద్, కృష్ణమూర్తి, సాయి కృష్ణ, అంకారావు, జ్ఞాన శేఖర్, భరత్ కుమార్, రాంబాబు, మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వజన కళా మండలి ఆధ్వర్యంలో మా స్టార్టీ 20 వ వార్షిక వేడుకలు.

ఆల్వాల్, మేజర్ న్యూస్ : విశ్వ జన కళా మండలి ఆధ్వర్యంలో శనివారం రాత్ర నిర్వహించిన మా స్టార్టీ 20 వ వార్షిక వేడుకలను మా స్టార్టీ 73 వ పుట్టిన రోజు సందర్భంగా రవీంద్ర భారతి మినీ హాల్ లోమధ్యాహ్నా ము 02-00 గంటలకు ఘనంగా నిర్వహించడం జరిగింది.మాస్టార్జీ 20 వ వార్షికోత్సవ వేడుకలు మాస్టార్జీ 73వ పుట్టినరోజు సందర్బంగా మాజీ మిలిటరీ ఆఫిసర్స్ ఫ్యామిలీకి, దళిత సంఘాలలో క్రియశిలంగా సేవలు అందించిన నాయ కులకు, కళా కారులకు, భీమ్ కోరేగావ్ యుద్ధవీర్ అవ్వా ర్డ్ - 2024, ఇవ్వడం శాలువ పువ్వుల బొక్కేలతో సన్మానిచ డం, చాల అభినందానియ.మాస్టార్జీ వ్రాసిన అసలు భారతీయుల పాటలు పుస్తకాని నల్ల సూర్య ప్రకాష్ ఆవిష్కరణ చేశారు అని అణగారిన ప్రజలహక్కుల పోరాట కమిటీ,గద్దర్ అభిమానుల సం ఘ, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు మాస్టార్జీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాయి.ఈ కార్యక్రమ లో అనేక మంది మాజీ సైనికులు,దళి త సంఘాల నాయకులు, కళాకారులు పాల్గొని డ్యాన్స్ లతో,పాటలతో దద్దారి లింది. అనేక మంది పేక్షకులతో హాల్ నిండి పోయింది.



ఆల్వాల్ : గణేష్ చతుర్థి వేడుకల్లో భాగంగా ఆల్వాల్ లోని ఫస్ట్ అవెన్యూ కాలనీలో విశాల్ కరంచంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ప్రేమ్, సాజిద్లతో కలిసి హాజరైన కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినాయకుని ఆశీస్సులు కోరారు.

## నిపుణులైన వైద్యులతో నాణ్యమైన వైద్యం అందించి ప్రజల మన్ననలనందు కోవాలి

కడిల్ కేర్ క్లినిక్ ప్రారంభించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో నిర్వాహకులు డాక్టర్ ఎన్ నరేష్ కుమార్, డాక్టర్ పూజ మాలి సారద్యం లో ,ఓల్డ్ ఆల్వాల్ రెడ్డి ఎంక్లేవ్ ,సుచిత్ర రోడ్డు.లోకడిల్ కేర్ క్లినిక్ ను ఆదివారం కదిలింది కేర్ క్లినిక్ ను మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు ప్రారంభించారు.అస్తమా పేషెంట్లకు చిన్నపిల్లలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉంటాయని తెలియపరిచారు సరియైన సదుపాయాలు కల్పించి సరైన వైద్యం అందించాలని మైనంపల్లి నిర్వాహకులను కోరారు ఈ కార్యక్రమంలో మనోజ్ బొబ్బిలి సురేందర్ రెడ్డి సర్వేష్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు



కాప్రా మేజర్ న్యూస్, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ప రిశీలించారు అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు డ్రైనేజీ ఓవర్ ఫ్లో కష్టాలు లేకుండా ఉండేందుకు పెద్ద పైప్ లైన్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స మేనేజర్ వేణు గోపాల్ కాలనీవాసుల, స్థానిక నాయకులు సాయి ముదిరాజ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

## కులగణన పూర్తి చేసిన తర్వాతే పంచాయతి ఎన్నికలు నిర్వహించాలి

### బి. సి. ల పట్ల వివక్ష చూపితే గత ప్రభుత్వానికి పట్టిన గతే... జాజుల లింగం గౌడ్

ఆల్వాల్, మేజర్ న్యూస్ : చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బీసీ నేత లింగంగౌడ్, బి. సి. ల. కులగణన వెంటనే చేపట్టాలని జాజుల లింగం గౌడ్ ఆదివారం ఓ పత్రికా ఆరకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కులగణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి గత 8 నెలలుగా రాష్ట్రంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రేవు, మావు అంటూ కాలయాపన చేస్తూ కులగణన పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.కులగణన పై అఖిలపక్ష పార్టీలు, వివిధ ప్రజా స్వామిక సంఘాలు, ఉద్యమ సంస్థలు ముక్తకంఠంతో కులగనను చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం దాటవేత వైఖరి అవలంబించడం చాలా దారుణం అన్నారు.బీసీ కులగణన చేయకుండా బీసీ రిజర్వేషన్లను తగ్గించి బీసీల వ్యతిరేకతతో కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూశాడని, కెసిఆర్ బాటలోనే మేము కూడా నడుస్తామని కాంగ్రెస్ అనుకుంటే బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు స్పందించాలని లేకుంటే వాళ్ళ ఇండ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగనన నిర్వహించి బీసీలకు జనాభా ప్రకారం వాటా దక్కాలని మాట్లాడుతుంటే ఆయన బొమ్మతో గెలిచిన ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనపై మీనా వేషాలు లెక్కబెడుతుందని, కులగనను చేయకుండా దేశ స్థాయిలో రాహుల్ గాంధీ ప్రతిష్టకు బంగం కలిగే విధంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు.

## కుటుంబ సమేతంగా విచ్చేసి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ వినాయక చవితి సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయు యువజన సంఘం చైర్మన్ కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా కుటుంబ సమేతంగా విచ్చేసి, శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం నుంచి మన పెద్దలు, మనం ఎటువంటి కార్యక్రమం మొదలు పెట్టాలన్న ముందుగా శ్రీ విఘ్నేశ్వరుని పూజిస్తామన్నారు. ఆయన ఆశీర్వాదం ఉంటే అన్ని పనులు సక్రమంగా కొనసాగుతాయన్నారు. శ్రీ వినాయక స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నానన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు శ్రీ వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ రుగ్మతలను తొలగించే సామాజిక డాక్టర్లు జర్నలిస్టులు : సీఎం రేవంత్‌రెడ్డి

- జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి **38**ఎకరాల భూ కెటాయింపు ,జీవో ఆవిష్కరణ,
- **1100**మంది లబ్దిదారుల కుటుంబాల్లో వెల్లువిరిసిన ఆనందం...పండుగ..!
- అర్హులైన జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఇస్తాం–సీఎం
- వ్యవస్థలను బలోపేతం చేయడమే తమ లక్ష్యం: సీఎం
- థ్యాంక్యూ సీం : జర్నలిస్టుల కృతజ్ఞతలు
- మండలాలు, జిల్లాల్లో ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషిచేస్తామని సీఎం హామీ..
- ప్రమాదవశాత్తు చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు **1**లక్ష చెక్ అందజేసిన సీఎం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రతిసమస్యకు ఏదో ఒక పరిష్కరం ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చిక్కుముడిలాంటి తెలంగాణ సమస్యనే పరిష్కరించిన కాంగ్రెస్ ప్రభుత్వం 18యేళ్లుగా పరిష్కారం కాని జర్నలిస్టుల భూసమస్యను ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పరిష్కారం కుదిర్చామన్నారు. 73మంది జర్నలిస్టులు ఈ పరిష్కారాన్ని చూడకుండానే తనువు చాలించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేసారు జర్నలిస్టుల పేరుతో యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఇబ్బందులను సీఎం వివరించారు.వృత్తిపరమైన గౌరవాన్ని మనమే తెచ్చుకోవాలన్నారు. రాజకీయాలంటే కూడా ప్రజల్లో నింద ఉందని, ఇలాంటి చర్చ ప్రజల్లో రాకుండా ప్రజల కోరిక మీదనే పారదర్శకంగా పాలన చేస్తున్నామని, వ్యవ స్థల్లో మార్పు రావాలని తాము కోరుకుంటున్నామన్నారు. జర్నలిజం వ్యవస్థలో మార్పుకోసం కూడా తాము కృషిచేస్తున్నామన్నారు. రాజకీయపార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తికి, ప్రజలకు వివరించడానికి కమ్యూనిస్టులు పత్రికలు పెట్టారని, కానీ కమ్యూనిస్టులు పెట్టిన పత్రికలపై తీవ్రమైన విమర్శలు రాలేదని, కానీ నేడు రాజకీయ పార్టీలు ప్రారంభించిన పత్రికలు ఉన్మాదంగా ప్రవర్తిస్తున్నాయని , ఇది సమాజంలో వచ్చిన కొత్త సమస్య అని సీఎం అన్నారు. కొందరు చేసిన తప్పులను నియంత్రించుకోవాలని, అది అందరికి అంటుకునే ప్రమాదం ఉందని అన్నారు.సెక్రటేరియట్‌లోకి జర్నలిస్టులను ఆహ్వానిస్తున్నామని ఇది ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన మార్పు అని పేర్కొన్నారు.విలువలతో కూడిన జర్నలిస్టులు రావాలని కోరారు. విలువలను భ్రష్టుపట్టిస్తున్న జర్నలిజం, జర్నలిస్టుల పనిపట్టే పని జర్నలిస్టులే తీసుకోవాలని కోరారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్యకార్డులు, ఇంటి పట్టా విషయాల్లో న్యాయం చేస్తామన్నారు. పత్రికలు, జర్నలిస్టులు వాడే పదప్రయోగాలపై శ్రద్ధ పెట్టాలని కోరారు. .ప్రజల కోసం,ప్రజల మధ్యన ఉండి,ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులు ఒకవైపు– రాజకీయ పార్టీల ప్రయోజనాలకోసం ,స్వప్రయోజనాలకోసం పనిచేసే పత్రికలు, జర్నలిస్టులు మరో వైపు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నిబంధనలను ఫ్రేం చేసుకుని ముందుకు వస్తే జర్నలిస్టులను స్వాగతిస్తామని సీఎం అన్నారు. ఢిల్లీలో ఉన్న జర్నలిస్టుల ఆరోగ్యభద్రతపై తాము ఢిల్లీలో అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గైడ్‌లైన్స్ తయారు చేసుకుని ముందుకు వస్తే జర్నలిస్టుల సమస్యలు ఏవైనా ఉన్నా కొత్త విధివిధానాలను రూపొందించుకొని పరిష్కరిస్తామని అన్నారు. వ్యవస్థలను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రెస్ అకాడమీ దగ్గర చిల్లిగవ్వ లేదని ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి వాపోతున్నారని, బాధపడాల్సిన అవసరం లేదని 10కోట్ల రూపాయలను తక్షణమే సీఎం కెటా యిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. జర్నలిస్టులకు శిక్షణ, ఫిలాసఫి..ఇతర అకాడమీ కార్యక్రమా లకోసం 10కోట్లను డెవలప్‌మెంట్ ఫండ్ సీఎం విచక్షణాధికారాలను ఉపయోగించి అందజేస్తున్నామని అన్నారు.ప్రజలందరి భాగస్వామ్యంతో అద్భుతమైన నగరం ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తామని , దానిలో ఫోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిస్టుల భాగస్వామ్యం ఉంటుందన్నారు.

## బేయర్ కన్స్యూమర్ హెల్త్ నుండి మల్టీవిటమిన్ సుప్రడిన్

హైదరాబాద్, మేజర్ న్యూస్: బేయర్స్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్ నుండి భారతదేశపు ప్రముఖ మల్టీవిటమిన్ బ్రాండ్, సుప్రడిన్ ఫెటీగ్ సర్వేను ప్రారంభించింది. 10 నగరాల్లో నిర్వహించిన ఒక అధ్యయనం, 85% యువ భారతీయులు ఇతర ఆశ్చర్యకరమైన ఫలితాలతో అలసిపోయారని వెల్లడించింది. నేషనల్ న్యూట్రిషన్ వీక్తో కలిసి విడుదల చేయబడిన ఈ సర్వే, పెరుగుతున్న పోషకాహార అంతరంపై అవగాహన పెంచడం, స్వీయ-సంరక్షణను ప్రోత్సహించడం లక్ష్యంగా సుప్రదిన్ యొక్క 'వన్ నేషన్ 100% న్యూట్రిషన్' మిషన్ను నొక్కి చెబుతుంది. గణనీయమైన ప్రాంతీయ మరియు జనాభా వైవిధ్యాలతో భారతదేశంలోని శ్రామిక జనాభాలో అలసట పెరగడంపై పరిశోధనలు వెలుగుచూశాయి. భారతదేశం, దాని పెద్ద చైతన్యవంతమైన యువత జనాభాతో, అలసట, అలసటకు సంబంధించిన ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. 25-45 సంవత్సరాల వయస్సు గల భారతదేశంలోని యువకులలో అలసటపై సర్వేలో 83% మంది అలసట కారణంగా తరచుగా విరామాలు అవసరమని, 74% మంది పగటిపూట నిద్రపోవడం లేదా అప్రమత్తంగా ఉండటం వారి ఉత్పాదకతకు ఆటంకం కలిగిస్తున్నారని వెల్లడైంది. ఇంకా, 69% మంది పనులు ప్రారంభించడం లేదా పూర్తి చేయడం కష్టంగా ఉంది , 66% మంది రోజువారీ కార్యకలాపాలను పూర్తి చేయలేకపోతున్నారు, అలసట కారణంగా మా పని చేసే జనాభాలో చాలా తక్కువ శక్తి ఉంది. బేయర్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్లోని భారతదేశం, బంగ్లాదేశ్ మరియు శ్రీలంక దేశాధిపతి సందీప్ వర్మ, సర్వే ఫలితాలపై ఇలా వ్యాఖ్యానించారు, పోషకాహారంపై సంభాషణకు సుప్రదిన్ నాయకత్వం వహించారు. సూక్ష్మపోషకాల లోపాలను పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యత కోసం బలమైన న్యాయవాది. మా సుప్రదిన్ ఫెటీగ్ సర్వే శ్రామిక శక్తిలో గణనీయమైన అలసటను వెల్లడిస్తుంది, ఇది వారి ఉత్పాదకతను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ పరిశోధనలు మన దేశంలోని పోషకాహార అంతరాలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. భారతదేశంలోని ప్రముఖ మల్టీవిటమిన్ బ్రాండ్ అయిన సుప్రదిన్ వద్ద, భారతీయులందరి సరైన ఆరోగ్యానికి 100% పోషకాహారం యొక్క ముఖ్యమైన ప్రాముఖ్యతను సాధించడం మా లక్ష్యం. అలసట మిమ్మల్ని నెమ్మదించనివ్వవద్దు–సుప్రడిన్ యొక్క సమతుల్య మల్టీవిటమిన్లతో మీ రోజును ఉత్తేజపరచండి, వృాఎద్ధి చెందండి! ప్రొఫెసర్ డాక్టర్ కేతన్ కె మెహతా, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్, కార్డియో పల్మోనాలజిస్ట్ డయాబెటాలజిస్ట్, ముంబై ఇలా వ్యాఖ్యానించారు.

## గణనాథుడికి ఘనంగా పూజలు చేసిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం న్యూ శ్రీనివాస కాలనీ లోని వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయకుడిని ఆరాధించేవారికి జ్ఞానం, సమృాఎద్ధి, అనుకున్న పనులన్నీ నెరవేరుతాయని అన్నారు. న్యూ శ్రీనివాస కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, మహేష్ యాదవ్, ప్రకాష్, ఖరీమ్, రాజారెడ్డి, రామకృాఎష్ణారెడ్డి, వెంకటేష్ యాదవ్, కమిటీ వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ ఆకాంక్ష ఆధ్వర్యంలో మట్టి గణపతుల వితరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :. శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ఆడికెమెట్ ఆంజనేయ స్వామి గుడి,శంకర మఠం, విద్యానగర్,ప్రభుత్వ పాఠశాలల్లో పంచిపెట్టడం జరిగింది.సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి మాట్లాడుతూ దాదాపు గత 10 యెళ్లుగా గణపతులను పంచిపెడుతున్నామని, గతంలో మట్టి గణపతులను తయారు చేయడంలో శిక్షణ కూడా ఇచ్చామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు తమవంతుగా కృాఎషిచేస్తున్నట్లు తెలిపారు.పిల్లల్లో కూడా అవగాహన కలిగించాలని పాఠశాలల్లో కూడా పంచినట్లె తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణ,హైమవతి,లత,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.